జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్ , విజయవాడ | సంపుటి : 01 సంచిక : 85 | గురువారం , ఏప్రిల్ 30 , 2026 , | పేజీలు -8 | వెల : 2 /-

# తెలంగాణలో ఉద్యోగులకు

## రూ.1000 కోట్ల బకాయిల విడుదల

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు రూ.1000 కోట్ల నిధులను బుధవారం విడుదల చేశారు. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల్లో నెలకు రూ.700 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీ ప్రకారం మార్చి 2026 వరకు చెల్లింపులు కొనసాగాయి. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం నుంచి నెలవారీ విడుదలను రూ.1000 కోట్లకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.రూ.వెయ్యి కోట్లు విడుదలఈ నిర్ణయంతో ఏప్రిల్ నెలకు సంబంధించిన మొత్తం రూ.1000 కోట్లను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. దీని ద్వారా ఉద్యోగులపై ఉన్న ఆర్థిక ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా ఈ నిర్ణయం పెద్ద ఊరట కలిగించింది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలన్నీ క్లియర్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీని వల్ల వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెడికల్ బిల్లుల చెల్లింపులను వేగవంతం చేసి, ఆలస్యం లేకుండా క్లియర్



చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం మెడికల్ బిల్లులు ప్రాధాన్యతగా చెల్లిస్తున్నట్లు సమాచారం. ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పెండింగ్ బకాయిల విడుదల, జీపీఎఫ్ క్లియర్, మెడికల్ బిల్లుల చెల్లింపుల వేగవంతం అన్ని కలిపి ఉద్యోగులకు గణనీయమైన ఉపశమనం కలిగించాయి. ఈ నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు భారీ ఊరట లభించింది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) బకాయిలన్నింటినీ తాజా నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ జీవితాంతం సేవలు అందించి, రిటైర్మెంట్ తర్వాత తమ సొంత నిధుల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఈ చెల్లింపులు కొండంత అండగా నిలవనున్నాయి. కేవలం జీపీఎఫ్ మాత్రమే కాకుండా, విద్యార్థుల కు అందాల్సిన స్కాలర్‌షిప్‌ల చెల్లింపులకు కూడా ఈ నిధుల ద్వారా మార్గం సుగమమైంది.ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు సంబంధించి కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. మెడికల్ బిల్లుల చెల్లింపులో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని, వాటిని ఎప్పటికప్పుడు ప్రాధాన్యత క్రమంలో క్లియర్ చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మెడికల్ బిల్లుల రీయింబ ర్స్‌మెంట్ ప్రక్రియ అత్యంత వేగంగా, ఎలాంటి అడ్డంకులు లేకుండా జరుగుతోంది. ఉద్యోగుల ఆరోగ్య అవసరాల విషయంలో రాజీ పడకూడదన్న ప్రభుత్వ సంకల్పం ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది.

## తెలంగాణ పదో తరగతి

# ఫలితాల విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 29:**

తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధ వారం మధ్యాహ్నం ప్రభుత్వ సల హాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని




మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత అని టైప్ చేసి హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు.

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10%
తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14%
ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86%
ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71% ఉత్తీర్ణత
ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30%
హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23%

## ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారంలోకి వచ్చేది

# కాంగ్రెస్సే

**నిజామాబాద్, ఏప్రిల్ 29:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీ సీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబా ద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్ర



ంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నా రు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రె స్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలి పారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గే ది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసి ందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం




**బంగాల్ :**బంగాల్ రెండోవిడత పోలింగ్ బుధవారం ముగియటంతో ఎగ్జిట్ ఫలితాలు విడుద లయ్యాయి. బంగాల్, అసోం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరికి సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ రిలీజ్ అయ్యాయి. అసోంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే హ్యాట్రిక్ కొట్టనుందని ఎగ్జిట్ ఫలితాలు వెల్లడయా య్యి. దాదాపు ఏడు సంస్థలు అంచనాలు విడుదల చేయగా అన్నీ కూడా కమలం పార్టీకే జైకొట్టాయి. అటు కేరళ శాసనసభ ఎన్నికల్లో ఖణఖీ కూటమి విజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. 140 స్థానాలున్న కేరళ అసెంబ్లీలో అధివిజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ కారం చేపట్టడానికి స్థానాల్లో విజయం సాధించాల్సి ఉండగా మెజార్టీ మార్క్‌ను ఖణఖీ కూటమి అందుకుంటుందని పేర్కొన్నాయి.

# కార్యకర్తలే పార్టీ బలం

## తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది

**అమరావతి:**తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ కార్యకర్తలు ఎప్పుడూ ఆత్మగౌరవంతో ఉంటారని, ఎవరికీ తలవంచరని కొనియాడారు. "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా, ఈసారి కమిటీల ఎంపికలో కష్టపడిన వారికి, సాధారణ స్థాయి నేతలకు కూడా పెద్దపీట వేశామని ఆయన గర్వంగా ప్రకటించారు.పార్టీ చరిత్రలో మొదటిసారిగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఒక మండల అధ్యక్షురాలికి మరియు క్లస్టర్ ఇన్‌చార్జికి అత్యున్నతమైన 'పొలిట్‌బ్యూరో'లో స్థానం కల్పించడం విశేషం. మహిళల కు, చదువుకున్న యువతకు ఈ కొత్త కమిటీల్లో ప్రాధాన్యతనిచ్చామని చంద్రబాబు తెలిపారు. రామ్మోహన్ నాయుడు, శబరి వంటి యువ నాయకులను జాతీయ స్థాయి పదవుల్లో నియమించామని చెప్పారు. నారా లోకేశ్ గురించి మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన కార్యకర్తల కోసం పడిన కష్టం, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడంలో చూపిస్తున్న చొరవ అమోఘమని, అందుకే ఆయనకు వర్కింగ్ ప్రెసిడెంట్ అనే 'బాధ్యత'ను అప్పగించామని వివరించారు.రాష్ట్ర అభివృద్ధిపై కూడా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం వల్ల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైనప్పటికీ, కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని మళ్లీ పట్టాలెక్కిస్తున్నామని చెప్పారు. నిలిచిపోయిన పథకాలను పునరుద్ధరిం చడమే కాకుండా, ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను కూడా అమలు



చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నాన్ని గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థల ద్వారా టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతామని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని భరోసా ఇచ్చారు.చివరగా, ప్రత్యర్థి పార్టీలపై చంద్రబాబు ఘాటు విమర్శలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని నాశనం చేసిన వారు, ఇప్పుడు కూడా అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేయాలని చూస్తున్నారని, కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో టీడీపీని మరింత బలోపేతం చేయాలని, 2024 ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.


## రేవంత్ రెడ్డికి నాకు వ్యక్తిగత

# పంచాయతీ లేదు



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 'అధికారం రావడం, పోవ డం రొటీన్‌గా జరిగేదే. నాయకులు, ప్రభుత్వా లు మారుతుంటాయి. కానీ.. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించాలి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో పాటు.. బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయి. అధికారం మనకేమీ కొత్త కాదు' అని మాజీ మంత్రి అన్నారు.గత ఎన్నికల సమయంలో ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడవద్దని, ఆగమై ఓటు వేయొద్దని అన్నారని మాజీ మంత్రి తెలిపారు. రేవంత్ రెడ్డికి.. తనకు వ్యక్తిగత పంచాయతీ లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించామని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతారని క్లియర్‌గా చెప్పారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలామంది చెప్పారని తెలిపారు. 2023 తర్వాత బీఆర్ఎస్‌కు చాలా షాక్‌లు తగిలాయన్నారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. కేసీఆర్‌కు రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు' అని కేటీఆర్ తెలిపారు.గతంలో కేసీఆర్ రైతుబంధు ఇస్తుంటే.. ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా అని? పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధును కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని గుర్తుచేశారు. కానీ.. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలన్నారు. చాలా నియోజకవర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు.. ఈ ఎమ్మెల్యే తమకొద్దని అనుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ వెల్లడించారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు



**హైదరాబాద్, ఏప్రిల్ 29:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించ గా, ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ) ఆధ్వర్యంలో 2,623, వివిధ సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు నడుస్తున్నాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 6,500 లారీలను సిద్ధం చేశారు. ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరింది. ధాన్యం నిల్వ కోసం ముందస్తుగా 20 కోట్ల గన్నీ సంచులను సిద్ధంగా ఉంచారు. ఇప్పటివరకు రూ. 2,031 కోట్ల విలువైన 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. రైతులకు ఇప్పటికే రూ. 323 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. 3.46 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయడం ద్వారా 64,779 మంది రైతులకు లబ్ధి చేకూరింది. అలాగే, 30,220 మెట్రిక్ టన్నుల సెనగ కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యింది' అని అన్నారు.

## మే 4న ఐదు రాష్ట్రాల్లో గెలిచి

# హ్యాట్రిక్ సాధిస్తాం



**హర్దోయీ:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావ రణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియో గించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హార్దోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావి ంచారు. బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తో ంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడి యాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దా ల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను' అని మోదీ అన్నారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధి ంచనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంక ల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు.

# ఉద్యోగులకు 'భట్టి' భరోసా: 1000 కోట్ల బకాయిల విడుదల!

- డిప్యూటీ సీఎం ఆదేశాలతో ( బుధవారం)నిధులు విడుదల చేసిన సందీప్ కుమార్ సుల్తానియా
- నెలకు 700 కోట్ల నుండి 1000 కోట్లకు పెరిగిన చెల్లింపులు.
-అక్టోబర్ 2025 వరకు రిటైర్డ్ ఉద్యోగుల GPF క్లియర్.
- ఎప్పటికప్పుడు ఉద్యోగుల మెడికల్ బిల్లులను క్లియర్ చేస్తున్న ప్రభుత్వం





**హైదరాబాద్, ఏప్రిల్ 29 ::**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాల మేరకు, ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం 1000 కోట్ల నిధులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు నిధుల విడుదల చేయటం జరిగింది. ఈ మేరకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అసెంబ్లీ లో ఇచ్చిన హామీ నెరవేర్చినారు.గత ఏడాది ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రభుత్వం నెలకు ?700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఆ ప్రకారంగా మార్చి 2026 వరకు ప్రతినెల ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేసింది. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని 1000 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ నెలకు సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అత్యంత సానుకూలంగా స్పందించింది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల ఛాఫీ బకాయిలన్నింటినీ ఈ నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం.ఉద్యోగుల ఆరోగ్య అవసరాలకు సంబంధించి మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా, ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ?మెడికల్ బిల్లులు, స్కాలర్‌షిప్‌లకూ మోక్షం ?ఉద్యోగుల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క రోజు కూడా జాప్యం లేకుండా మెడికల్ బిల్లుల చెల్లింపులు రెగ్యులర్‌గా జరిగేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు. వారి సమస్యలను పరిష్కరించడం మా బాధ్యత" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. పెంచిన నిధులు, క్లియర్ అయిన ఛాఫీ బకాయిలు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఉన్నతాధికారులు పేర్కొన్నారు??ఉద్యోగ వర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనే విషయాన్ని ఈ తాజా నిర్ణయం నిరూపిస్తోంది. "ఉద్యోగుల కష్టాలను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటుంది" అని అధికారులు పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి చొరవతో పెద్ద మొత్తంలో నిధులు విడుదల కావడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# మే 21 నుండి జూన్ 1 వరకు సరస్వతీ అంత్య పుష్కరాలు







**హైదరాబాద్, ఏప్రిల్ 29 ::** సరస్వతీ అంత్య పుష్కరాలాను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. బుధవారం సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి గారి ఛాంబర్ లో ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు తో కలసి సరస్వతి అంత్య పుష్కరాలు పోస్టర్, అధికారిక టీజర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఈ సరస్వతీ అంత్య పుష్కరాలను మే 21 నుంచి జూన్ 1 వరకు 12 రోజుల పాటు కాళేశ్వరంలో నిర్వహిస్తున్నట్లు అన్నారు. పుష్కరాలకు 30.63 కోట్లతో 162 అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు పుష్కర స్నానం, స్వామి దర్శనం చేసుకొనే విధంగా ఏర్పాట్లు చేయాలని, అన్ని శాఖల సమన్వయంతో పని చేయాసని అధికారులను కోరారు. ఈ అంత్య పుష్కరాలకు 30 లక్షల భక్తులు ఈ పుష్కరాలకు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సరస్వతి ఆది పుష్కరాలు (మే 15, 2025 నుండి మే 26, 2025), సమ్మక సారలమ్మ జాతర నిర్వహణకు అవకాశం వచ్చిందని, వీటిని అత్యంత ఘనంగా నిర్వహించామని అన్నారు. ఇప్పుడు సరస్వతి అంత్య పుష్కరాలు, వచ్చే సంవత్సరం రానున్న గోదావరి పుష్కరాలకు కూడా పనులను కూడా ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ, సరస్వతీ పుష్కరాలను భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అన్నారు. 10 రోజుల ముందే పుష్కరాల పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య కలగకుండా పోలీసు యంత్రాంగం, ఇతర శాఖల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని కోరారు. కాళేశ్వరం దేవస్థానం పునర్నిర్మాణానికి రూ. 198 కోట్లను కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, ఈ పుష్కరాలను మే 21 నుంచి జూన్ 1 వరకు 12 రోజుల పాటు కాళేశ్వరంలో నిర్వహిస్తున్నట్లు అన్నారు. పుష్కరాల మొదటి రోజు ఉదయం 5 గంటల 43 నిమిషాలకు ప్రారంభ పుష్కర స్నానాన్ని కంచికామకోటి పీఠాధిపతి శంకర విజేంద్ర సరస్వతీ స్వామి చేస్తారని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ ను ఆహ్వానించామని తెలిపారు. ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఉదయం పుష్కర స్నానం చేసే విధంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రతి రోజు త్రివేణి సంగమం వద్ద సాయంత్రం 6.30 ఘనంగా కాశి పండిట్ లు హారతి నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, కాళేశ్వర ఆలయ ట్రస్ట్ చైర్మన్ మోహన్ శర్మ, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.స్పెషల్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖచే జారీ చేయనైనది.

# మిగిలిన అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తి.

- నాగోల్ డివిజన్ పరిధిలోని రామాంజనేయ కాలనీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటన.




**ఎల్బీనగర్,ఏప్రిల్ 29,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** నాగోల్ డివిజన్ పరిధిలోని రామాంజనేయ కాలనీవాసుల అభ్యర్థన మేరకు ఈ రోజు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఇటీవల శాసనసభ్యులు సుధీర్ రెడ్డి చొరవ వల్ల దాదాపు 66 లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజీ పనులు మంజూరు చేసి పూర్తి చేయించడంతో సమస్యలు తగ్గినట్లు కృతజ్ఞతలు తెలిపారు.అయితే ఇంకా సుమారు 70 మీటర్ల మేర డ్రైనేజీ లైన్ పనులు మిగిలి ఉన్నాయని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా కాలనీలో మంచినీటి సదుపాయం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ,కొన్ని గల్లీలలో కొత్తగా వాటర్ లైన్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కాలనీలో సి.సి.రోడ్ల నిర్మాణం చేపట్టాలని కూడా ప్రజలు కోరారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు సుధీర్ రెడ్డి స్పంది స్తూ కాలనీవాసుల సమస్యలను సమగ్రంగా పరిశీ లించి మిగిలిన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెర్కు సంగీత ప్రశాంత్ గౌడ్,సీనియర్ బారాస నాయకులు అనంతుల రాజిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు చిరంజీవి,సతీష్ యాదవ్, శిల్పారెడ్డి,సీతారాములు,రమేష్,పోచంపల్లి రాజేందర్ రెడ్డి మరియు కాలనీవాసులు సత్తిరెడ్డి,వెంకట రాములు,రవి,ం ాంచందర్,ప్రేమ్ కుమార్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం.. మారని రోడ్ల దుస్థితి

**రాయపోల్, ఏప్రిల్ 29 :** గుంతల దారితో వాహనదారులు ప్రతి రోజు పడరాని పాట్లు పడుతున్నారు. గతంలో ఈ రోడ్డు పంచాయతీరాజ్ పరిధిలో ఉండేది. కానీ ప్రస్తుతం ఆర్అండ్‌బీ శాఖలో ఉంది. దౌల్తాబాద్ మండలం హైమద్ నగర్ నుంచి రాయపోల్ మండలం వయా రామారం, వడ్డేపల్లి, బేగంపేట మిధుగా నాచారం వరకు రోడ్డు మరమ్మతుల పనులు చేపడుతామని గతంలో అధికారులు, నాయకులు హామీలు ఇచ్చినా నేటికి కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా ఈ రోడ్డుపై వెళ్లలంటే వాహనదారులు జంకుతున్నారు. తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.వడ్డేపల్లి, బేగంపేట నాచారం వరకు రోడ్డుపై అడ్డుగడుగునా గుంతలు ఉండడంతో వాహనదారులకు, ప్రయాణికులకు నరకయాతన తప్పడం లేదు. అధ్వాన్నంగా ఉన్న రోడ్డు డబుల్ విస్తరణ పనులు ముమ్మరంగా చేపడుతామని చెప్పి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారిన మండలంలో రోడ్ల పరిస్థితులు మారడం లేదని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైమద్ నగర్ నుంచి తిర్మలాపూర్, రామారం, గుర్రల సోఫ నుంచి వడ్డేపల్లి బేగంపేట నాచారం వరకు



గుంతలతో అధ్వానంగా ఉన్న రోడ్డును మరమ్మతులు చేయాలని గతంలో పలు గ్రామాల ప్రజలు గుర్రాల సోఫా వద్ద రోడ్డుపై ఆందోళన చశారు.ఆయా గ్రామాల ప్రజలు, యువకులు, విద్యార్థులు గతంలో అన్ని పార్టీల నాయకులకు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై మూలమలుపులు కూడా ఉండడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.



ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు మరమ్మతుల పనులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఆర్అండ్‌బీ అధికారులు తగిన శ్రద్ధ వహించి వాహనదారుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని గుంతాల మయంగా ఉన్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# శాంతి చర్చల పేరుతో దొంగాట !

ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయిల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పుకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో. ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఎప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం మీద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ధ ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తు న్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మూర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మెహరింప జేస్తోంది. హర్మూజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను యానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు.శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ మీడియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హోర్ముజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగ్నమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్తిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది. ఒప్పందం కుదిరే వరకూ నిర్బంధం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు.

# జన గణన

## స్వీయ నమోదు తప్పుడు సమాచారానికి ఆస్కారం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చెప్పుకొని జనగణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే ... ఎప్పుడూ ప్రభుత్వ ఉద్యోగులచే ఇంటింటి లెక్కల తీసే విధానం అమలు లో ఉండగా కొత్తగా స్వీయ నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం ద్వారా సరైన సమాచారం రాక పోగా తప్పుడు సమాచారం నమోదుకు అవకాశం ఉండే వీలున్నది.అసలైన నిజమైన నిర్ధిష్టమైన సరైన సంపూర్ణ సమాచారం జన గణన గణకుల చేత,వారి పై ఉన్న పర్యవేక్షకుల పర్యవేక్షణలోనే నిజమైన సరైన సమాచారం రావడం జరుగుతుంది.జనగణన కార్యక్రమానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నది అనే భావన ప్రభుత్వానికి ఉందని భావిస్తే స్వీయ నమోదు చేసుకున్న వ్యక్తుల సమాచారాన్ని తప్పనిసరిగా ఎన్యూమరేటర్స్ తో మళ్ళీ పునః సమీక్షించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని చెప్పక తప్పదు.

# ఐక్యతతోనే అభివృద్ధి

**గ్రేటర్ వరంగల్ పెరిక సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వద్దె రవీందర్**





**పెరిక సంఘం ఆధ్వర్యంలో భద్రకాళి బ్రహ్మోత్సవాలు**

కుల సమాజం కలిగిన భారతదేశంలోనే పెరిక కుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పెరిక కుల సంగీయులు సంఘాలకు, పార్టీలకు అతీతంగా ఐక్యమై పరస్పర సహకారంతో అభివృధి బాటలో నడవాలని గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వద్దె రవీందర్ అన్నారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవాలయంలో వద్దే రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన బ్రహ్మోత్సవాలలో ఆయన కుల సంగీయులను ఉద్దేశించి మాట్లాడారు. పెరిక కుల సంఘం రి.నెం: 891/2014, 757/2017 ఆధ్వర్యంలో శరభవాహన సేవ బుధవారం ఉదయం భద్రకాళి బ్రహ్మోత్సవాల కమిటీ చైర్మన్ దిడ్డి నరేందర్, కన్వీనర్ ఆచార్య వద్దే రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనాయి. వరంగల్ పట్టణంలోని భద్రకాళి దేవాలయంలో ప్రతి ఏడాది జరిగే భద్రకాళీభద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత 14 సంవత్సరాలుగా పెరిక కులం ఐక్యతతో అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని, అందులో భాగంగా బుధవారం హస్తా నక్షత్ర వృషభ లగ్న పుష్కరాంశ ఉ. 7.37 ని.లకు ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభ, వాయిద్య మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక కుల సంఘ పెద్దలు, జిల్లా పెరికకుల సంఘం నాయకులు కుటుంబ సభ్యులతో పాల్గొని అమ్మవారికి భక్తుల గోత్రనామాలతో అర్చన చేసి పూజలు నిర్వహించారు. పెరిక కులం బి.సి వర్గాలలో ఒక సముచిత స్థానం పొందే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ బ్రహ్మోత్సవాలలో పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సాయిని నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అచ్చె వినోద్ కుమార్, జిల్లా నాయకులు బెడిద అనిల్ కుమార్, బెదద వెంకన్న, దొంగరి శ్రీనివాస్, చిలుసాని రాజు పెరిక మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

**– ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం వాయిదా**

గతంలో ప్రకటించిన విధంగా బుధవారం ప్రధానం చేయాల్సిన పెరిక కుల ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం వాయిదా వేసినట్లు గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ వద్దె రవీందర్ తెలిపారు. ఇంటర్, ఐఐటి, మెడిసిన్ తోపాటు ఈరోజు పలితాలు వెలువడి అయ్యే పదవ తరగతి విద్యార్థులకు కలిపి ప్రతిభా పురస్కారాలు ఇవ్వాలని కమిటీ నిర్ణయించినందని తెలిపారు. ఇట్టి మార్పును విద్యార్థులు గమనించాలని, తదుపరి ప్రతిభా పురస్కారాల – 2026 బహుకరణ తేదీ త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల గృహప్రవేశం లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్





**కామారెడ్డి జిల్లా 29-04-2026 :** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల గృహప్రవేశం లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగాఅడ్లూర్ గ్రామం 2వ వార్డ్ లోని లబ్దిదారుల గృహప్రవేశానికి వెళ్లి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక 2వ వార్డ్ కౌన్సిలర్ మోతిలాల్, 1వ వార్డ్ కౌన్సిలర్ గడ్డ మీది మహేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, లబ్దిదారులు, నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ అమరవీరు స్తూపం వద్ద ఘనంగా బెల్లీ లలిత 52వ జయంతి.



**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** తెలంగాణ గౌరవ గాయని, ప్రజల హక్కుల కోసం పోరాడిన అమర జీవి బెల్లీ లలిత 52వ జయంతిని పురస్కరించుకుని భువనగిరి అమరవీరు స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

కుతాడి సురేష్,స్థానిక నాయకులు మహిళా నాయకులు,ప్రజా ప్రతిని ధులు ఆమె విగ్రహానికి పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కుతాడి సురేష్ మాట్లాడుతూ... బెల్లీ లలిత సేవలను స్మరించుకుం టూ,ఆమె తెలంగాణ ఉద్యమంలో చేసిన త్యాగాలు,పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించిన సేవ లను గుర్తు చేశారు.ఆమె ఆశయా లను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తు న పాల్గొని ఆమెకు ఘనంగా నివా ళులు అర్పించారు.

# ప్రజలు తిడితే పైశాచికానందమా... సీఎం సిగ్గుపడాలి – కేటీఆర్

**- ప్రజల బాధలను చూసి ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే తనకు శాడిస్టిక్ ప్లెజర్ వస్తుందన్న రేవంత్ పై మండిపాటు**



**హైదరాబాద్, ఏప్రిల్ 29 ::** ప్రజల బాధలు పట్ల పైశాచిక ఆనందం పొందుతున్నానని బాహాటంగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డిని ఏమనాలని ప్రశ్నప్రజలు, ప్రతిపక్షాలు తిడుతుంటే తనకు శాడిస్టిక్ ప్లెజర్ వస్తుందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో మోసపోయిన ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాల వలన అన్యాయానికి గురవుతున్న వర్గాలు ప్రభుత్వాన్ని నిందిస్తుంటే తనకు సంతోషం కలుగుతుందంటూ రేవంత్ రెడ్డి సంబరపడుతున్నాడని కేటీఆర్ అన్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వానికి సమస్యలు తెలియజేస్తుంటే రేవంత్ రెడ్డి తనకు పైశాచిక ఆనందం వస్తుందని ప్రతిపక్షాల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో గురుకుల విద్యార్థులు 140 మంది చనిపోయినా రేవంత్ రెడ్డికి సిగ్గు అనిపించడం లేదన్నారు. కనీసం కోతలు లేకుండా కరెంట్ ఇవ్వలేకపోతున్నందుకు, రైతుబంధు రైతుల ఖాతాల్లో వేయలేకపోతున్నందుకు సిగ్గు అనిపిస్తుందా లేదా అని కేటీఆర్ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రైతుల ధాన్యం రోడ్ల మీద తడిసి రైతులు ఏడుస్తుంటే కనీసం బాధ కూడా అనిపిస్తుందా లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతుంటే... వారి బాధలను చూసి ప్రభుత్వాన్ని మేము తిడితే ప్రతిపక్షాల తిట్లతో తనకు శాడిస్టిక్ ప్లెజర్ వస్తుందని... పైశాచిక ఆనందం పొందుతున్నానని బాహాటంగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డిని ఏమనాలని ప్రశ్నించారు. ఇంత నిస్సిగ్గుగా పైశాచిక ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రిని ఏమనాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ప్రతిసారి "నేను మారిన మనిషిని" అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి యథావిధిగా అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి వివిధ పార్టీలకు చెందిన నేతలు భారత రాష్ట్ర సమితిలో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు.రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా వారి భవిష్యత్తును గందరగోళంలోకి నెడుతున్నారన్నారు. విద్యార్థులు కాలేజీ చదువులకు దూరమయ్యే పరిస్థితి కాంగ్రెస్ పాలనలో నెలకొన్నదని కేటీఆర్ అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన మంచి పథకమని, భారత రాష్ట్ర సమితి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొనసాగించిందన్నారు. కానీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోతే కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా, కాలేజీలకు రాకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు హైకోర్టుకు వెళ్తే ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో, మీరు కాలేజీ వాళ్లు తల్లిదండ్రుల దగ్గర వసూలు చేసుకోవాలని తీర్పు ఇచ్చిందని, ఇలాంటి తీర్పు వచ్చిన తర్వాత విద్యార్థుల కాలేజీ చదువులు అంధకారంలో కూరుకుపోయినా కూడా ప్రభుత్వానికి సిగ్గు అనిపించడం లేదన్నారు. గత ప్రభుత్వం విద్యారంగానికి విపరీతమైన ప్రాధాన్యతనిచ్చి గురుకుల పాఠశాలల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ వరకు అన్ని రంగాల్లో విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత రైతుబంధు పూర్తిగా ఆగిపోయిందని, చివరికి రైతన్నలకు యూరియా బస్తాలు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. పండించిన ధాన్యంతో పాటు ఇతర పంటలను కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్‌దన్నారు. రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ధాన్యం, మక్కలు, శనగలు, జొన్నల వంటి పంటల కొనుగోళ్లు దాదాపుగా నిలిచిపోయాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవకుండా, రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించకుండా కేవలం బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఈ కార్యక్రమాలను నిలిపివేస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అని చెప్పుకుంటూ కనీసం మహబూబ్‌నగర్ జిల్లాకైనా ఒక్క మంచి పని చేశాడా అన్న విషయాన్ని ప్రజలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడని, కేసీఆర్ పరిపాలన గురించి తెలంగాణలో ఏ పల్లెను అడిగినా చెబుతారన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు నెలల్లో అమలు చేస్తానని చెప్పి, 30 నెలల తర్వాత కూడా అవి అమలు చేయకుండా అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. మూడు నెలలు కాదు, 30 నెలలైనా పథకాలు అమలు కాలేదంటే ఆ పథకాలను గాని, ఆ వ్యక్తిని గాని ఏమనాలి అని ప్రశ్నించారు.పెండింగ్ ప్రాజెక్టుల్లో కనీసం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయడం లేదని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టు కావడంతో దాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతిసారి అప్పుల కారణంగా అభివృద్ధి చేయలేమని సాకులు చెబుతున్నారని, కానీ గత ప్రభుత్వం తెచ్చిన ప్రతి అప్పు ప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించిందన్నారు. కానీ ఈ ప్రభుత్వం మూడు లక్షల 80 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకుని ఒక్క రూపాయి పనీ చేయలేదన్నారు. అడ్డగోలుగా అప్పులు తెచ్చి రైతుబంధు వంటి పథకాలను పక్కనపెట్టి 'రాహుల్ బంధు'ను మాత్రం జోరుగా నడిపిస్తున్నారని కేటీఆర్ అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం ఒకప్పుడు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండగా, ఈరోజు రియల్ ఎస్టేట్ భూముల ధరలు పడిపోయి రైతులు, ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం భూములు కొనుగోలు చేసిన మధ్యతరగతి వర్గాలు కూడా ఈరోజు ఆందోళనలో కూరుకుపోయాయని అన్నారు.అధికారంలో ఉన్నా, లేకున్నా 25 సంవత్సరాల పాటు ప్రజలతో, వారి ఆకాంక్షలతో నిలబడి తెలంగాణ సాధించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ అన్నారు. అధికారం ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిసారి ప్రజల పక్షంగానే ఉంటామని తెలిపారు.

## శ్రీ గరుడ హనుమద్ మూర్తులకు పుర ప్రజల చేత క్షీరాభిషేకం



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 29**

శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము లో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించేటటువంటి శ్రీ గరుడ, హనుమద్ మూర్తి స్థాపన ప్రయుక్త పాంచాంహ్నిక అష్ట కుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞ కార్యక్రమము లో భాగంగా శ్రీ గరుడ హనుమద్ మూర్తులకు పుర ప్రజల చేత క్షీరాభిషేకం కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శాసనసభ్యులు వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ షబ్బీపూర్ రాజు, తో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, దేవాలయం మాజీ చెర్మెన్లు శ్రీనివాస్ రావు (తులసి), గొట్టుముకుల పెద్ద భాస్కర్ రావు మరియు మాజీ చెర్మన్లు, భక్తులు తదితరులు పాలుగొన్నారు.

# భువనగిరిలో ఘనంగా 'తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత 52వ జ యంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పించడం జరిగింది.





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** తెలంగాణ గానకోకిల బెల్లి లలిత 52వ జయంతి వేడుకలు పట్టణం లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ గానకోకిల బెల్లి లలిత విగ్రహ కమిటి,బెల్లి లలిత కుమా రుడు సూర్య ప్రకాష్ జన్ని వెన్నెల సమన్వయ కర్తలుగా, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యం లో అత్యంత ఘనంగా నిర్వహించ బడ్డాయి.రాజకీయ పార్టీలకు, కులమతాల కు అతీతంగా పట్టణంలోని ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాలు, వివి ధ సంఘాల నాయకులు,అభిమా నులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు శ్రీ కృష్ణ యాదవ సం ఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ నాయకులు మాట్లాడు తూ..తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహ కమిటీ కి మేము ఎల్లవేళ ల. విగ్రహాన్ని ఏర్పాటు చేసేవరకు అన్ని విధాలుగా అండగా ఉంటా మని తెలియచేశారు.ఆశయ సాధ న కోసం ప్రతి ఒక్కరూ కృషి చే యాలని, సామాజిక మార్పు కోసం ఆమె చేసిన పోరాటం మరువలేని దని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ఆమె జయంతిని నిర్వహించడం ఆమె పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమ ని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమా ర్,వైస్ ఛైర్మన్ మంజుల వెంకటేశ్వ ర్లు,బట్టు రామచంద్రయ్య,మల్లా రెడ్డి,కూర వెంకటేష్,శ్రీ కృష్ణ యాద వ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ బర్రె జహంగీర్, కనుకుంట్ల బాబురావు,చిక్కుల వెంకటేశం, శ్రీ నివాస్ నేత,తోటకూర వెంకటేష్, తుమ్మేటి పండు యాదవ్,గుర్రాల శ్రీనివాస్,జలిగం విఘ్నేష్,కుతాడి సురేష్, హమీద్,మర్రి పాండు,ర్యా కల రమేష్,గుండెబోయిన సురేష్, హరినాథ్

# పుస్తక జ్ఞానానికి 'అక్షర' రూపం... లోటస్ ల్యాప్ విద్యార్థుల వినూత్న విద్యా యాత్ర!!

**- అక్షర వనంలో పుస్తక జ్ఞానానికి ఆచరణాత్మక అనుభవం**
**- ఆకట్టుకున్న శ్రీపతిరెడ్డి, మాధవ రెడ్డిల ప్రసంగాలు**





**హైదరాబాద్, ఏప్రిల్ 29:** విద్యార్థులు కేవలం నాలుగు గోడల మధ్యే కాకుండా, ప్రకృతి ఒడిలో.. క్షేత్రస్థాయి అనుభవాల ద్వారా నేర్చుకున్నప్పుడే అది పరిపూర్ణ విద్య అవుతుందని అక్షరవనం చైర్మన్ శ్రీపతి రెడ్డి అన్నారు. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ (దిల్సుఖ్‌నగర్, బోడుప్పల్, బడంగిపేట్, ఓక్ వుడ్ ఇంటర్ నేషనల్ స్కూల్, సమారిటన్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన 'అక్షరవనం' విద్యా యాత్ర ముగింపు సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

**విద్యలో నూతన ఒరవడి**

కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ.. "ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కులతో పాటు వృత్తి నైపుణ్యాలు (ఎశీఙ్ఱశీఙ్రీ వాఎఱశ్రీశ్రీం) ఎంతో కీలకం. విద్యార్థులు ఫ్యాబ్రికేషన్, ప్లంబింగ్ వంటి పనులను స్వయంగా చేసి చూడటం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అక్షరవనం వేదికగా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

**ఆచరణాత్మక బోధనపై మాధవ రెడ్డి, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విశ్లేషణ చేశారు**

అనంతరం అక్షరవనం డైరెక్టర్ మాధవ రెడ్డి మాట్లాడుతూ.. రైటింగ్ ఇంప్రూవ్మెంట్ (ఔఙా), మినిమమ్ న్యూమరికల్ స్కిల్స్ (వీచీూ) వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మౌలిక సామర్థ్యాలను పెంపొందించినట్లు తెలిపారు.
లోటస్ ల్యాప్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ.. తరగతి గదిలోని కెమిస్ట్రీ ల్యాబ్ కిచెన్‌కు ఎలా అన్వయమవుతుందో, నిత్యజీవితంలో సైన్స్ ప్రాధాన్యత ఏమిటో విద్యార్థులు ఇక్కడ ప్రత్యక్షంగా నేర్చుకున్నారని, ఇలాంటి యాత్రలు విద్యార్థుల మేధోవికాసానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు.

**జీవన నైపుణ్యాల అవశ్యకతపై గొట్టిపర్తి భాస్కర్ ప్రసంగం**

ఈ సందర్భంగా రోమింగ్ న్యూస్ చీఫ్ ఎడిటర్ గొట్టిపర్తి భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాల్లో చదివిన అంశాలను క్షేత్రస్థాయిలో ప్రకృతితో మమేకమై నేర్చుకోవడం అభినందనీయమని కొనియాడారు. అక్షరవనం వంటి ప్రాంగణాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని, ముఖ్యంగా విత్తన శుద్ధి, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పర్యావరణంపై మమకారం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని ఆకాంక్షించారు.

**ఈ కార్యక్రమంలో ఓక్ వుడ్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, లోటస్ ల్యాప్** డైరెక్టర్ అభిషేక్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు సాగిన ఈ శిక్షణ విద్యార్థులకు సరికొత్త అనుభూతిని మిగిల్చింది.

# స్కాలర్‌షిప్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం.

**- ప్రజాభవన్‌లో విద్యాశాఖ అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష..**



**హైదరాబాద్, ఏప్రిల్ 29 ::** రాష్ట్రంలోని పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కాలర్‌షిప్ నిధుల సమస్యపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బుధవారం ప్రజాభవన్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన స్కాలర్‌షిప్‌ల పెండింగ్ అంశంపై చర్చించారు.గత కొంతకాలంగా ఆగిపోయిన స్కాలర్‌షిప్ బకాయిలను క్లియర్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన తెలిపారు.

# నాగోల్ పోలీస్ స్టేషన్ పోక్సో కేసులో మూడు సంవత్సరాల శిక్ష.




**ఎల్బీనగర్,ఏప్రిల్ 29, తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**
ఈ రోజు అనగా 29/04/2026 న క్రైమ్ నెంబర్ 385/2024 కేసులో, పోక్సో చట్టం ప్రకారం, 28/2025 కు సంబంధించి నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసును ఎల్.బి.నగర్‌లోని రంగారెడ్డి జిల్లా అత్యాచారాలు మరియు పోక్సో చట్ట కేసుల విచారణ మరియు పరిష్కారానికి గాను ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి విచారించి, నిందితుడు కిన్నెర నాగరాజు, తండ్రి సైదులు, వయస్సు 37 సంవత్సరాలు, ఉద్యోగం సెక్యూరిటీ గార్డ్, నివాసం ప్లాట్ నెం. 25, విజయ గౌరి నిలయం, ప్లాంట్ డాక్టర్స్ కాలనీ, హైదర్‌గూడ, సైబరాబాద్, రంగారెడ్డి జిల్లా, స్వస్థలం నాయకనిగూడెం, ఖమ్మం జిల్లా, కు మూడు సంవత్సరాల జైలుశిక్ష విధించి, రూ. 6000/- జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి రూ. 50,000/- పరిహారం మంజూరు చేశారు.
దర్యాప్తు అధికారి వి. రమేష్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగోల్ పోలీస్ స్టేషన్.

# DPRO కార్యాలయం, నిజామాబాద్ జిల్లా





**నిజామాబాదు జిల్లా** రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో దివ్యాంగులకు ట్రై మోటరైజడ్ స్కూటీలు, బ్యాటరీ సైకిళ్లు, బిజినెస్ ఏంపవర్ కార్ట్లు, బిజినెస్ ఆటోలు, మోటార్ సైకిళ్ళు, ల్యాప్ ట్యాపులు, సహాయ ఉపకరణాలను అందజేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క
కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఎమ్మెల్యే లు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, రాకేష్ రెడ్డి లు మేయర్ ఉమారాణి, కార్పొరేషన్ చైర్మన్ లు అన్వేష్ రెడ్డి, తాహిర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ దిలీప్ కుమార్ చేతులు మీదుగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మ ఆధ్వక్షతన తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో 75 స్కూటీలు, మొత్తం గా 140 మంది వికలాంగులకి ఉపకారణాల పంపిణీ ఈ సందర్భంగా మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ వికలాంగుల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, వికలాంగులు ఆత్మగౌరవంతో బ్రతకడం ఏకైక లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ వికలాంగుల కోసం జాబ్ పోర్టల్ ఏర్పాటు చేశామని
వికలాంగుల అంగ వైకల్యం నిర్ధారణ కోసం అత్యాధునిక పరికరాలు కోసం 20 కోట్లు వెచ్చించామని తెలిపారు.

గత బి ఆర్ ఎస్ పాలనలో వికలాంగుల పరికరాలు కోసం 10 ఏండ్లలో 64 కోట్లు ఇస్తే ఒకే సంవత్సరం లో వికలాంగుల కార్పొరేషన్ కి 50 కోట్లు కేటాయించిన ప్రభుత్వం రేవంత్ అన్న ప్రభుత్వమని అన్నారు. గత 10 ఏండ్లలో వికలాంగులకి 1500 స్కూటిలు ఇస్తే ఒకే సంవత్సరం లో నేటి ప్రజా ప్రభుత్వం 2000 వేల స్కూటీలు ఇచ్చిందని అన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తూ వారికి పెద్దన్నలా అండగా నిలుస్తున్నారని వీరయ్య పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో దివ్యాంగుల కోసం ఇంత విస్తృత స్థాయిలో ట్రై సైకిళ్లు, మోటార్ స్కూటర్లు, బ్యాటరీ వీల్‌చైర్లు, ఇన్నోవేటివ్ వీల్‌చైర్లు, బ్యాటరీ సైకిల్ బిజినెస్ కార్ట్లు, స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, బిజినెస్ ఆటోలు పంపిణీ చేయడం ఇదే మొదటిసారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగం కల్పించే ఫైల్‌పై తొలి సంతకం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. దివ్యాంగుల ఆర్థిక స్వావలంబన కోసం మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తొలి సంతకం చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ఉద్యోగాలలో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్, ఉన్నత విద్యలో 5 శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లలో 5 శాతం, రాజీవ్ యువ వికాసం లో 5 శాతం రిజర్వేషన్, పోలీస్ అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగాలలో రిజర్వేషన్ నీ వికలాంగుల సంక్షేమ, ఆత్మ గౌరవ ప్రతీక రేవంత్ కల్పించారని అన్నారు. దేశం లో ఎక్కడా లేని విదంగా ఇద్దరు వికలాంగులు పెండ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మితో పాటు అదనంగా రూ 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. గతంలో 75 శాతం వైకల్యం ఉన్నవారికే స్కూటీలు అందించేవారని, ప్రస్తుతం 40 శాతం వైకల్యం ఉన్నవారికీ స్కూటీలతో పాటు ఉపకరణాలు, వాహనాలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో డిగ్రీ లేదా పీజీ చదువుతున్న వారికే ఇచ్చే వారు అని కానీ రేవంత్ ప్రభుత్వం కేవలం 10 వ తరగతి పూర్తి చెసిన ఏదైనా వృత్తి చేసుకునే వారికి ఇస్తుందని అన్నారు దివ్యాంగుల ప్రతిభను ప్రోత్సహించడంలో భాగంగా, వరంగల్‌కు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి ఒలింపిక్స్‌లో పతకం సాధించిన సందర్భంగా రూ. ఒక కోటి నగదు బహుమతితో పాటు ఉద్యోగం, 500 గజాల ఇంటి స్థలం కూడా ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ అని అన్నరు. వికలాంగుల ఉద్యోగులు కోసం ఉన్న చోటనే లేదా దగ్గర లోనే ప్రమోషన్ పొందేలా జి ఓ ఏం ఎస్ నంబర్ 34 ఇచ్చి వికలాంగుల ఉద్యోగాలులో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి రేవంత్ అని అన్నారు. ఆరు సంవత్సరాల లోపు వికలాంగుల చిన్నారులకి శస్త్ర చికిత్సలు చెసి సాధారణ వ్యక్తులు గా మార్చడం కోసం ఒక యజ్ఞంలా బాల భరోసా కార్యక్రమం ప్రారంభించిన గొప్ప మానవత్వవాదని రేవంత్ అని అన్నారు.

# బాలలు మత్తు పదార్థాలకు నో చెప్పండి




**(జనగామ ఏప్రిల్ 29 తెహెల్కా న్యూస్ జనగామ ప్రతినిధి)**
జనగామ జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, డీసీపీ శ్రీ రాజమహేందర్ నాయక్ ఆధ్వర్యంలో, సీఐ శ్రీ సత్యనారాయణ రెడ్డి , మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, ఏహెచ్‌టీయూ, డ్రగ్ కంట్రోల్ బృందం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి పెంబర్తి మహాత్మా జ్యోతిరావు పూలే కళాశాలలో "బాలల భద్రత -- మత్తు పదార్థాలకు నో చెప్పండి" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల రక్షణ, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, వాటి నివారణ చర్యలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం, అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, ఆన్‌లైన్ మోసాల నివారణ, వ్యక్తిగత సమాచార రక్షణపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, బాధ్యతాయుత పౌరులుగా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మే డే వారోత్సవాలను జయప్రదం చేయండి. ఏఐటీయూసీ రాష్ట్ర కా ర్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపు





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:**
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వ్యతిరే క 4 లేబర్ కోడ్ ల రద్దుకై కార్మికు లు ఉద్యమించాలని ఏఐటీయూ సీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు.
పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో ముద్రించిన 141 వ మే డే వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ..మే డే అనేది కేవలం ప్రపంచ కార్మి కులకు ఒక పండుగ మాత్రమే కా కుండాప్రపంచ కార్మిక వర్గ పోరాటా ల ప్రతీక అని పేర్కొన్నారు. 1886 మే1న అమెరికాలోని చికాగో నగ రంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు ప్రారంభించిన మహా స మ్మె ప్రపంచకార్మిక చరిత్రలో మైలు రాయిగా నిలిచిందన్నారు. ఆ పోరాటంలో అనేక మంది కార్మి కులు ప్రాణత్యాగం చేయడం వల్లే ఈ రోజు అంతర్జాతీయ కార్మిక ది నోత్సవంగా గుర్తింపు పొందిందని వివరించారు.మే డే చరిత్ర మనకు కార్మికుల ఐక్యత,పోరాటస్ఫూర్తి, హక్కుల సాధనకు నిరంతర కృషి ఎంత అవసరమో గుర్తు చేస్తుంద ని తెలిపారు.ప్రస్తుతం కూడా కార్మి కులు అనేక సమస్యలను ఎదు ర్కొంటున్నారని,కాంట్రాక్ట్ విధానం, తక్కువ జీతాలు,ఉద్యోగ భద్రత లే కపోవడం,ఆటో,హమాలి, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు,కనీస వేతనం ప్రతి నెల 26 వేలు,కనీస పెన్షన్ 5వేలు,4 లేబర్ కోడ్ లను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధారణ వంటి సమస్యలపై ఐక్యంగా పోరాడవల సిన అవసరం ఉందని,మేడే సంద ర్భంగా కార్మికుల అడ్డాల వద్ద జెం డా దిమ్మెలకు రంగులు వేసి తోర ణాలతో అలంకరించి,ఎర్రజెండాల ను ఎగురవేసి మేడే పోరాట చరి త్రను కార్మికులకు వివరించి జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను ఘనం గా నిర్వహించాలని ఇమ్రాన్ పిలు పునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ?

# ఆకుల విక్రమ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెల్ల హరికృష్ణ.

**కూకట్ పల్లి న్యూస్ ఏప్రిల్ 29.**
ఎస్ వి ఎస్ (గ్రూప్స్) మేనేజింగ్ డైరెక్టర్ ఆకుల విక్రం కుమార్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ లోని వారి కార్యాలయంలో మర్యాదగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, షామీర్పేట్ శ్రీనివాస్ పటేల్, అంబటి సంతోష్ చక్రవర్తి పటేల్.



# రాయబార భారం



మా కాలేజీలోనే డిగ్రీ చదువుతున్న మాలను రవీందర్ అన్నయ్యవాళ్ల ఫ్రెండ్ ఇష్టపడ్డాడు. అందుకోసం ఆమెను పరిచయం చేసుకొమ్మని రవీందర్ అన్నయ్య నన్ను అడిగారు. నేను అవుననో, కాదనో చెప్పేలోగానే.. నా చేతిలో రెండు వందలు పెట్టారు. అప్పుడే వచ్చిన చిన్నాన్న వాళ్లు.. నాన్నే నాకు డబ్బులు పంపారని అనుకున్నారు.

క్కడ ఇంకొక సంగతి చెప్పాలి. నేను ఇంటర్ రెండో సంవత్సరంలోకి వచ్చేసరికి మా ఆర్థిక పరిస్థితి మాత్రమే కాదు, హైదరాబాదులోని చిన్నాయనల ఆర్థిక పరిస్థితులు కూడా దిగజారాయి. చిన్నాయనలిద్దరికీ ఉద్యోగాలు లేవు. పెద్ద చిన్నాయనకు అప్పటికే ఇద్దరు పిల్లలు. వాళ్ల స్కూలు ఫీజులు, ఇతర ఖర్చులకు డబ్బు ఎలా సమకూర్చేవారో తెలియదు. ఆ సంవత్సరమే చిన్న చిన్నమ్మతోబాటు పెద్ద చిన్నమ్మ కూడా మళ్లీ ప్రెగ్నెంట్‌గా ఉన్నారు.

మొత్తం ఉమ్మడి కుటుంబంలో ఏడుగురితోబాటు అదనంగా నేను ఒకదాన్ని. వాళ్లకు బమ్మెర నుండి బియ్యం లాంటివి వచ్చేవనుకుంటా. వాళ్లది పెద్ద ఇల్లు కనుక కాంపౌండ్‌ను అనుకుని ఉన్న మూడు నాలుగు పోర్షన్లు అద్దెకు ఇచ్చేవారు, ఆ డబ్బు వచ్చేది. మా అమ్మ ఆ ఇంటి ఆడబిడ్డ అని నన్ను బాగానే చూసేవారు. అమ్మ అప్పుడప్పుడూ ఏవైనా పంపించేది గానీ, మొదట్లోనే వాళు వద్దన్నారని డబ్బు ఏమీ పంపేది కాదు.

అప్పుడప్పుడూ చిన్నాయనల్లో ఎవరో ఒకరు నా దగ్గర డబ్బు బదులు తీసుకుని వాళ్లకు రాగానే మళ్లీ ఇచ్చేవారు. నా దగ్గర మాత్రం డబ్బులు ఎక్కడుంటాయి? మా నాన్న నేను హైదరాబాద్ వచ్చేటప్పుడు పుస్తకాలకో, పెన్నులకో, పేపర్లకో అవుతాయని ఇచ్చినవే. అయితే, నేను పెద్ద స్పెండింగ్ లేడీ ఆఫ్ ఇండియా. 'నీ దగ్గర పైస ఒక్కరాత్రి కూడా నిద్ర చేయదు' అని అమ్మ ఎప్పుడూ అంటుండేది. ఇప్పటికీ అంతే! నేను బ్యాంకర్‌ని అయినా కూడా నాకు పెద్దగా సేవింగ్స్ ఏమీ ఉండవు. ఇంతకూ రవీందర్ అన్నయ్య డబ్బు ఇచ్చి వెళ్లిన మర్నాడే.. చిన్నాయనల్లో ఒకరికి డబ్బు అవసరం ఏర్పడి అడిగితే నా దగ్గరున్న ఆ రెండు వందలూ ఇచ్చేసాను. అది తిరిగి ఇవ్వడం ఆయనకు తొందరగా కుదరలేదు.

ఇక మాలను కలుసుకోవడం, ఆమెతో స్నేహం పెంచుకోవడం అనేది నా వల్ల కాలేదు. మాది ఒకే కాలేజీ అయినా, మా బిల్డింగ్ వేరు, తన బిల్డింగ్ వేరు. పైగా తొమ్మిది నుండి నాలుగు వరకు మాకు ప్రాక్టికల్స్, థియరీ క్లాసులు ఉండేవి. మధ్యలో లంచ్‌లో నేను ఇంటికొచ్చి తిని వెళ్లేదాన్ని. నాలుగవగానే అయిదు నిముషాల్లో ఇంటికి రాకపోతే నాయనమ్మ వాళ్లు కంగారు పడతారని భయం. పైగా నేను ఉన్నది బంధువుల ఇంట్లో. ఆ స్పృహతోనే ఎప్పుడూ ఉండేదాన్ని. ఓసారి లెక్చరర్ రాకపోవడం వల్ల మాకేదో క్లాసు క్యాన్సిల్ అయింది. అప్పుడు మాలను కలుద్దామని బర్కత్‌పూరాలో ఉన్న సత్తెమ్మ నరసింహారావు కాలేజీ బిల్డింగ్‌కు వెళ్లాను. మాల వాళ్లకు క్లాసు ఉంది. అది అయ్యేదాకా ఆగి ఆమెను కలిసాను. "బాగున్నవా అక్కా!" అని అడిగాను. "బాగున్నాను! ఏంటీ ఇటొచ్చావ్?" అన్నది మాల. అప్పటికే ఆమె ఉచ్చారణ తెలంగాణా వదిలేసి ఆంధ్రాకు మారిపోయింది. ఆమె డ్రెస్సింగ్, మేనరిజం అన్నీ మారాయి. సెలవుల్లో మాతో ఆడిన మాల వేరు. చుట్టూ పరిసరాలు అలాంటివి.

నేను అబద్ధం చెప్పలేను. అలాగని నిజమూ చెప్పడానికి కుదరదు. 'నీ కోసమే! నీతో పరిచయం పెంచుకోవడం కోసమే వచ్చాను' అంటే ఏమైనా బాగుంటుందా? అసలు ఉన్న విషయం చెబితే ఆమె ఊరుకుంటుందా! ఎన్నో సందేహాలు.

"ఏం లేదక్కా! ఉత్తగనే ఒచ్చిన!" అన్నాను గొంతు తడారిపోతుంటే. మాల నావంక చిత్రంగా చూసి.. "సరే! నాకు క్లాసుంది" అని వెళ్లిపోయింది. నాక్కూడా క్లాసుకు టైం అవుతుంటే వచ్చేసాను. ఆ రోజే నాకు అర్థం అయింది, నేను ఆమెతో చనువో, స్నేహమో కొనసాగించే అవకాశమే లేదని. ముందు నాకంత చొరవ గానీ, మనుషుల్ని ఆకట్టుకునే లక్షణం గానీ, సరదాగా కబుర్లు చెప్పి కట్టిపడేసే చాణక్యం గానీ లేవని అర్థమైంది. ఆ తర్వాత రెండు మూడుసార్లు ఆమె కనిపించినప్పుడు నేను నవ్వితే తనూ నవ్వేది, ఒక్కోసారి అదీ లేదు. అంతే!

ఇక నా ముందున్న పెద్ద సమస్య అన్నయ్య వాళ్ల ఫ్రెండు తాలూకూ రెండొందలు వెనక్కి ఇవ్వడం. ఆ డబ్బు నా దగ్గర లేదు. చిన్నాయన ఇచ్చాక ఇవ్వాలి. తీరా ఆయన ఇచ్చేసరికి మా పరీక్షలైపోయి మా ఊరికొచ్చేసాను. పైగా అన్నయ్య కలిసినప్పుడే డబ్బు ఇవ్వాలి. నాకై నేను వెళ్లలేను. అమ్మకు అసలు విషయం చెప్పలేను.

ఇంతలోకే పెద్ద ఉపద్రవం వచ్చిపడింది. మా మేనత్త కూతురు డెలివరీ కోసం పుట్టింటికి వచ్చింది. ఆమెను చూసి రావడానికి వెళ్లిన అమ్మ తిరిగి వస్తూనే మొహమంతా జేవురించి నా మీద మండిపడుతూ.. "నీకింత బుద్ధి లేదేమే! మీ నాన పంపిన పైసలు గాక ఎవరెవరో కొత్తోళ్ల దగ్గర అప్పులు జేస్తవా? పైనుంచి గిన్ని రోజులైంది, నాకన్న చెప్పవా!? మిమ్ములనిద్దర్ని చదివిచ్చేటందుకు ఎంతమంది కాళ్లు పట్టుకున్న? ఎన్ని అవతారాలెత్తిన? 'ఆడపిల్లలకు చదువులెందుకు?' అని ఎంత మందితోటి మాటలు పడి చదివిచ్చిన? ఆమె అన్నన్ని మాటలంటుంటే నా తలకాయ కొట్టేసినట్టయింది.. ఎరికేనా?" అంటూ దులిపేసింది.

"ఏమైందమ్మా? నేను ఎవరి దగ్గర పైసలు తీసుకున్న?" అని నేను అడుగుతుండగానే.. నాన్న ఆ మాటలు విన్నట్టున్నాడు. "ఏంటిది? ఏమైంది?" అంటూ అక్కడికొచ్చాడు.

"ఏమో! ఇదట ఆ... రమ్మ భర్త స్నేహితుని దగ్గర రెండు వందలు బదలు తీసుకొని మళ్ల ఇయ్యలేదట. ఆమె ఇవాళ నాతోని.. 'మనలో మనం అంటే ఏం గాదుగానీ, గట్ల పరాయోళ్ల పైసలు ఎగ్గొడితే ఏం మంచిగుంటది? ఆయిన మా ఆయనతోని చెబ్తుంటే ఇని నా ఇజ్జత్ పోయింది' అని నన్ను దెప్పుతుంటే దీన్ని అడుగుతున్న!" అంటూ.. అమ్మ నామాటే వినిపించుకోకుండా నాన్నతో చెప్పింది. అంతే! నాన్నకు ఒళ్లెరుగని కోపం వచ్చింది. అంత కోపం నాన్నలో నేనెప్పుడూ చూడలేదు. పిచ్చి కోపంతో నన్ను ఎడాపెడ

ఇక మాలను కలుసుకోవడం, ఆమెతో స్నేహం పెంచుకోవడం అనేది నా వల్ల కాలేదు. మాది ఒకే కాలేజీ అయినా, మా బిల్డింగ్ వేరు, తన బిల్డింగ్ వేరు. పైగా తొమ్మిది నుండి నాలుగు వరకు మాకు ప్రాక్టికల్స్, థియరీ క్లాసులు ఉండేవి. మధ్యలో లంచ్‌లో నేను

"ఏమో! ఇదట ఆ... రమ్మ భర్త స్నేహితుని దగ్గర రెండు వందలు బదలు తీసుకొని మళ్ల ఇయ్యలేదట. ఆమె ఇవాళ నాతోని.. 'మనలో మనం అంటే ఏం గాదుగానీ, గట్ల పరాయోళ్ల వినిపించుకోకుండా నాన్నతో చెప్పింది. అంతే! నాన్నకు ఒళ్లెరుగని కోపం వచ్చింది. అంత కోపం నాలుగవగానే అయిదు నిముషాల్లో ఇంటికి రాకపోతే నాయనమ్మ వాళ్లు కంగారు పడతారని భయం. పైగా నేను ఉన్నది బంధువుల ఇంట్లో. ఆ స్పృహతోనే ఎప్పుడూ ఉండేదాన్ని.

ఓసారి లెక్చరర్ రాకపోవడం వల్ల మాకేదో క్లాసు క్యాన్సిల్ అయింది. అప్పుడు మాలను కలుద్దామని బర్కత్‌పూరాలో ఉన్న సత్తెమ్మ నరసింహారావు కాలేజీ బిల్డింగ్‌కు వెళ్లాను. మాల వాళ్లకు క్లాసు ఉంది. అది అయ్యేదాకా ఆగి ఆమెను కలిసాను. "బాగున్నవా అక్కా!" అని అడిగాను. "బాగున్నాను! ఏంటీ ఇటొచ్చావ్?" అన్నది మాల. అప్పటికే ఆమె ఉచ్చారణ తెలంగాణా వదిలేసి ఆంధ్రాకు మారిపోయింది. ఆమె డ్రెస్సింగ్, మేనరిజం అన్నీ మారాయి. సెలవుల్లో మాతో ఆడిన మాల వేరు. చుట్టూ పరిసరాలు అలాంటివి. కొట్టాడు. ఇంకా చాలక అక్కడే మూలకున్న కర్ర తీసుకొని బాదాడు. నా ఒళ్లంతా ఎర్రగా వాతలు తేలాయి. వాటి బాధ కన్నా నన్నెవరూ అర్థం చేసుకోవడం లేదన్న బాధ నాకెక్కువైంది. ఇక ఉండలేక "పోల్లను చావగొడ్తరా ఏంది?" అంటూ అమ్మ అడ్డుపడింది. ఆ తర్వాత నేను అమ్మకు విషయమంతా చెప్పాను. "మరి మొదలే చెప్పొద్దా?" అంటూ అమ్మ ఎంతో బాధపడి, నా ఒళ్లంతా కొబ్బరినూనె రాసింది. ఏ రాత్రో నేను నిద్రలోకి జారుకుంటుండగా నాన్న నా పక్కన కూచుని.. ఒళ్లంతా నిమరడం గమనించి నా కళ్లల్లోంచి నీళ్లు వచ్చాయి. అయినా అలాగే కళ్లు మూసుకున్నాను. ఆ మర్నాడే నాన్నప పాలిచ్చే బర్రెను దూడతోసహా అమ్మేసి.. మా వదిన భర్తకు రెండు వందలు మనీయార్డర్ చేసి ఆ మాట ఆమెకు చెప్పేసా డు. దాంతో నా రాయబార భారం తొలగిపోయింది.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా రఘుపతికి నియామకం పత్రం అందజేసి సత్కరించిన ఎంపీ ఆర్.కృష్ణయ్య, డాక్టర్ ర్యాగ అరుణ్

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా రఘుపతి, ఏ.వీరయ్యల నియామకం**





**హైదరాబాద్ : ఏప్రిల్ 29 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా రఘుపతి, ఏ.వీరయ్యలు నియమితులయ్యారు. అదే విధంగా బీసీ సంక్షేమ సంఘరంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఏ.శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కె.ఆకాష్ మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శిగా కె.రవిలు నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య వారిని ప్రకటించి బుధవారం విద్యానగర్లోని బీసీ భవన్లో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర జాతీయ స్థాయిలో బీసీ సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దఎత్తున పోరాటాలు చేసి వాటిపరిష్కారంలో తమవంతు పాత్రగా కృషి చేస్తామన్నారు. బీసీ సమస్యల పరిష్కారం కోసం తాము చేస్తున్న సేవలకు గానూ పదవి కల్పించిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వర్గాల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో తాము కూడా భాగస్వాములవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీవెల్ఫేర్ అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బాణాల అజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థుల విజయదుందుభి

**- 98.99శాతం ఉత్తీర్ణత , రెండో స్థానంలో బీసీ గురుకులాలు**
**- 204 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత**
**- అత్యధిక మార్కులు 588 సాధించిన నితీషా, శ్రీనిధి**
**- 587 మార్కులు సాధించిన సాయి మనోజ్ రెడ్డి, లాస్య**
**- 580 కన్న ఎక్కువ మార్కులు సాధించిన 60**
**- 570 కన్న ఎక్కువ మార్కులు సాధించిన 364 మంది విద్యార్థులు**
**- 3598 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించారు**
**- విద్యార్థులను అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయాదేవి, ఎంజేపి కార్యదర్శి బడుగు సైదులు**



G Shashikanth
Marks 586
Jamgoan Boys



Vishwaprabhalika
Marks 585
Mandamarri Girls

మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంస్థ విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి విజయఢంకా మోగించారు. అత్యధిక మార్కులు 588 ఇద్దరు బాలికలు నితీషా, శ్రీనిధి సాధించగా, 587 మార్కులు సాయి మనోజ్ రెడ్డి, లాస్య సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ ఏడాది బీసీ గురుకుల విద్యార్థులు 98.99 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర సగటు కంటే 4.84 ఎక్కువ ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 294 పాఠశాలల నుంచి 204 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. 60 విద్యార్థులు 580 కంటే ఎక్కువ మార్కులు సాధించగా 570 కంటే ఎక్కువ మార్కులు 364మంది విద్యార్థులకు రాగా , 560 కంటే ఎక్కువ మార్కులు 1061 మంది విద్యార్థులు సాధించి తమ ప్రతిభను చాటారు. 3598 మంది విద్యార్థులు 90శాతం పైగా మార్కులతో తమ సత్తా చాటారు. ఈ ఏడాది 19,245మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19,047 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారిలో 9,093 మంది బాలురు, 9,954 మంది బాలికలు ఉన్నారు. బీసీ సంక్షేమ వసతి గృహాల ఉత్తీర్ణత శాతం 96.05రాష్ట్రంలోని బీసీ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో ప్రీ-మెట్రిక్ బీసీ హాస్టల్స్ 365 నుంచి పదో తరగతి పరీక్షలకు 4941 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 4746 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో బీసీ సంక్షేమ వసతి గృహాల ఉత్తీర్ణత శాతం 96.05గా నమోదు అయ్యింది. ఇందులో 285 వసతి గృహాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అన్ని జిల్లాల లోని హాస్టల్స్ 90 శాతం కన్న ఎక్కువ ఉత్తీర్ణత సాధించగా ఆదిలాబాద్, హైదరాబాద్ , ములుగు జిల్లాలు 100శాతం ఫలితాలను సాధించాయి. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను , బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్య కార్యదర్శి బాల మాయాదేవి, బీసీ గురుకుల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు.

# మేడే రోజున అన్ని గ్రామాల లో వాడవాడ ల్లో ఎర్రజెండా ఎగరేయండి.

**- కార్మిక శక్తిని చాటండి.**
**- సిహెచ్. రాజారెడ్డి. ఎక్స్ ఎమ్మెల్యే, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు**



**జనగామ. ఏప్రిల్ 29. తెహెల్కా న్యూస్ జనగామ ప్రతినిధి**

జనగామ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలోనే 140 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని కోసం పోరాడి అమరవీరులైన కార్మిక వీరుల పోరాట స్మృతి గా జరుగుతున్న మేడే దినోత్సవాన్ని అన్ని గ్రామాలలో వాడవాడలా ఎర్ర ఎర్రజెండాలు ఎగరవేయాలని, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, జనగామ మాజీ శాసనసభ్యులు సిహెచ్ రాజారెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈరోజు జనగామ జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయం గబ్బేట గోపాల్ రెడ్డి భవన్లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆకుల శ్రీనివాస అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా సమితి సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, 1886 సంవత్సరంలో కార్మిక వర్గాన్ని బానిసలుగా నిరంతరము పనిచేయిస్తున్న ఫ్యాక్టరీ యజమానుల , ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పని కోసం జరిపిన పోరాటంలో, ఫ్యాక్టరీ యజమాన్య గుండాలు మరియు ప్రభుత్వ పోలీసులు జరిపిన కాపుల్లో అనేక మంది కార్మికులు చనిపోవడం, వందలాది మంది కార్మికులకు తూటాలు పడి రక్తం కాలువలై ప్రవహిస్తున్న సందర్భంగా, రెచ్చిపోయిన కార్మిక వర్గం తమ మీద ఉన్న గుడ్డలు తీసి, రక్తంలో ముంచి ఎగిరేసిన ఎర్రజెండా తో ప్రత్తిన భూమిన కార్మిక వర్గ శక్తి, పోరాట ఫలితంగా 8 గంటల పని ఆనాటి నుండి అమల్లోకి వచ్చింది. కానీ నేటి బిజెపి మోడీ ప్రభుత్వం, అమరవీరుల అమరత్వంతో సాధించుకున్న ఎనిమిది గంటల పనిని, 12 గంటలు పని చేయాలని చట్టం చేస్తూ, కార్పొరేట్, ఫ్యాక్టరీ యాజమాన్య తొత్తులుగా మారి కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ తేవడాన్ని వ్యతిరేకిస్తూ, వాటిని ప్రతిఘటిస్తామని శపథం చేయాలని మొత్తం కార్మిక వర్గానికి, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, సొప్పరి సోమయ్య,రావుల సదానందం, కావటి యాదగిరి, జువారి రమేష్, పాతూరు ప్రశాంత్, మాలోత్ సీతారాం నాయక్, జీడి ఎల్లయ్య, మోటే శ్రీశైలం, చామకూర యాకుబ్, చల్లోజు మల్లేశం, సముద్రాల రాజు, నీలా కనకయ్య, గూగుల్ సఖి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ నటితో విజయ్ సర్ ప్రైజ్: షిర్డీ సాయిబాబా ఆలయంలో..





**తమిళనాడు :** తమిళనాడులో శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ఇక అందరి దృష్టి కూడా మే 4న జరగనున్న ఓట్ల లెక్కింపుపై పడింది. ఈ ఎన్నికల ఫలితాల కోసం అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో విజయ్ నూతన రాజకీయ శక్తిగా రంగప్రవేశం చేయడం దీనికి ప్రధాన కారణం. ఆయన స్థాపించిన తమిళగ వెట్రి కజగం రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇచ్చింది. గెలుపోటముల అంతర్యాన్ని తగ్గించడమే కాకుండా, ఫలితాలను తారుమారు చేయగలిగుతుందని రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల మధ్య విజయ్.. నేడు మహారాష్ట్రలోని ప్రఖ్యాత షిర్డీ సాయిబాబాఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రపు హారతిలో పాల్గొన్నారు. నీలం రంగు షర్ట్, నుదుట గంధపు బొట్టును ధరించి కనిపించారు విజయ్. ఈ ఉదయం చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరారు. షిర్డీ సమీపంలోని కాకడీ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయిబాబా సమాధికి శిరస్సు వంచి నమస్కరించారు. అక్కడే కొంతసమయం పాటు కూర్చున్నారు. ఆ సమయంలో ఆయన వెంట టీవీకేకు చెందిన కొందరు ముఖ్య నాయకులు ఉన్నారు. సుమారు గంట పాటు ఆలయంలోనే ఉన్నారు విజయ్ ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఆయనతో సెల్ఫీ దిగడానికి ప్రయత్నించారు. అదే సమయంలో సాయిబాబా ఆలయంలో ప్రముఖ కనిపించారు.

# టాప్ 5లో భారత్: సైనిక శక్తిలో ప్రభంజనం



**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదని భారత్ నిశ్చయించుకుంది. తన సైనిక సామర్థ్యాన్ని ఆధునీకరించుకుంటూ, రక్షణ రంగంలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. తాజాగా స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన గణాంకాలు భారతదేశ పెరుగుతున్న సైనిక ప్రాబల్యాన్ని చాటిచెబుతున్నాయి. భారతదేశం తన రక్షణ రంగాన్ని బలోపేతం చేసే దిశగా భారీ అడుగులు వేస్తోంది. నివేదిక ప్రకారం, 2025లో భారత్ తన సైనిక వ్యయాన్ని 8.9 శాతం పెంచుకుంది. దీంతో మొత్తం వి92.1 బిలియన్ల (సుమారు రూ.7.7 లక్షల కోట్లు) ఖర్చుతో ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద సైనిక వ్యయం చేసే దేశంగా భారత్ అవతరించింది. చైనా, అమెరికా వంటి అగ్రరాజ్యాల మధ్య భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం దేశ రక్షణ సన్నద్ధతకు నిదర్శనం. 2025 మే నెలలో భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో తలెత్తిన ఉద్రిక్తతలు ప్రాంతీయ సైనిక వ్యయం పెరగడానికి ప్రధాన కారణంగా నిలిచాయి. యుద్ధ విమానాలు, ఆధునిక డ్రోన్లు, క్షిపణి వ్యవస్థల కొనుగోలుపై భారత్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇదే సమయంలో పొరుగు దేశమైన పాకిస్తాన్ కూడా తన వ్యయాన్ని 11 శాతం పెంచి వి11.9 బిలియన్లకు చేర్చింది. చైనా నుండి కొత్త యుద్ధ విమానాలు, క్షిపణుల ఆర్డర్లు, పాత బకాయిల చెల్లింపుల వల్ల పాకిస్తాన్ ఖర్చు పెరిగినట్లు నివేదిక స్పష్టం చేసింది. ప్రపంచ సైనిక వ్యయంలో పెను మార్పులు ప్రపంచవ్యాప్తంగా రక్షణ వ్యయం వరుసగా 11వ సంవత్సరం కూడా వృద్ధి చెంది రికార్డు స్థాయిలో వి2.89 ట్రిలియన్లకు చేరింది. అగ్రస్థానంలో అమెరికా: ఉక్రెయిన్‌కు సహాయం తగ్గడంతో అమెరికా వ్యయం 7.5 శాతం తగ్గి వి954 బిలియన్లకు చేరినప్పటికీ, అది ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యధికం. రెండో స్థానంలో చైనా: వరుసగా 31వ సంవత్సరం కూడా చైనా తన బడ్జెట్‌ను పెంచుకుంటూ వి336 బిలియన్లకు చేర్చింది. మూడో స్థానంలో రష్యా: ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యా రక్షణ వ్యయం కోసం వి190 బిలియన్లను కేటాయించింది. నాలుగో స్థానంలో జర్మనీ: జర్మనీ తన సైనిక వ్యయాన్ని 24 శాతం మేర భారీగా పెంచింది. తద్వారా దాని రక్షణ వ్యయం వి 114 బిలియన్లకు చేరింది ప్రతి వ్యక్తిపై రక్షణ భారం ప్రపంచ దేశాలన్నీ తమ బడ్జెట్‌లో సగటున 6.9 శాతం సైన్యానికే కేటాయిస్తున్నాయి. అంటే ప్రపంచంలో ఉన్న ప్రతి వ్యక్తి రక్షణ కోసం సగటున వి352 ఖర్చవుతోంది. ప్రపంచ దేశాల మొత్తం జీడీపీలో 2.5 శాతం కేవలం రక్షణ కోసమే వినియోగిస్తున్నారు. 2009 తర్వాత ఈ స్థాయిలో సైనిక భారం పెరగడం ఇదే మొదటిసారి. పాక్ 31వ స్థానంలో..దేశ భద్రత విషయంలో పాకిస్థాన్ 31వ స్థానంలో నిలిచింది. పాక్ తన సైనిక వ్యయాన్ని 11 శాతం పెంచి 11.9 బిలియన్ డాలర్లకు చేర్చింది. పాక్‌తో పోలిస్తే భారత సైనిక వ్యయం దాదాపు 9 రెట్లు అధికం. భవిష్యత్తు అంచనాలుగాజా యుద్ధం ముగియడంతో ఇజ్రాయెల్ వ్యయం 4.9 శాతం తగ్గగా, ఇరాన్ ఖర్చు కూడా వరుసగా రెండో ఏడాది క్షీణించింది. అయితే, 2026 సంవత్సరానికి అమెరికా నిధులు ఇప్పటికే వి1 ట్రిలియన్‌ను దాటేశాయి. దీన్ని బట్టి చూస్తుంటే ప్రపంచవ్యాప్తంగా ఈ ఆయుధ పోటీ మరియు సైనిక వ్యయ ధోరణి 2026లో కూడా కొనసాగే అవకాశం ఉందని ాాఝూ=× విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఎల్పీజీ కనెక్షన్ వదులుకుంటున్న 42 వేల మంది! కారణం ఏంటి



**న్యూఢిల్లీ :** దేశంలో ఆటో ఎల్పీజీ వినియోగం ఈ ఏడాది ప్రారంభంతో పోలిస్తే ఏప్రిల్ నాటికి రెట్టింపు అయ్యింది. బుధవారం జరిగిన అంతర్-మంత్రిత్వ సమావేశంలో పెట్రోలియం మరియు సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ ఈ గణాంకాలను వెల్లడించారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో రోజుకు సగటున 177 టన్నులుగా ఉన్న విక్రయాలు, ఏప్రిల్ నాటికి రోజుకు 353 టన్నులకు చేరుకున్నాయి. అంటే కేవలం మూడు నెలల వ్యవధిలోనే విక్రయాల్లో దాదాపు 100 శాతం వృద్ధి నమోదైంది. ఆన్‌లైన్ బుకింగ్‌లు, డెలివరీ అథెంటికేషన్ కోడ్‌ల వంటి పారదర్శక విధానాల వల్ల అమ్మకాలు గరిష్ట స్థాయికి చేరాయని ఆమె వివరించారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల వల్ల ఎల్పీజీ దిగుమతులకు కొన్ని సవాళ్లు ఎదురైన మాట వాస్తవమేనని సుజాత శర్మ అంగీకరించారు. అయితే, ప్రభుత్వం తీసుకున్న ముందు జాగ్రత్త చర్యల వల్ల దేశీయ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగలేదని ఆమె స్పష్టం చేశారు. "దిగుమతులు ప్రభావితమైనా, మన దేశీయ ఎల్పీజీ సరఫరా నిరంతరం కొనసాగుతోంది. పంపిణీదారుల వద్ద ఎక్కడా కొరత లేదు" అని ఆమె ధృవీకరించారు. కమర్షియల్ ఎల్పీజీ విభాగంలో ప్రారంభంలో చిన్నపాటి ఇబ్బందులు ఎదురైనా, ప్రస్తుతం 70 శాతం సరఫరా పునరుద్ధరించబడింది. ఏప్రిల్ చివరి 28 రోజుల్లోనే 1,84,000 టన్నులకు పైగా కమర్షియల్ గ్యాస్ విక్రయాలు జరిగాయి. సాంప్రదాయ ఎల్పీజీ సిలిండర్ల నుంచి పైప్డ్ నాచురల్ గ్యాస్ వైపు వినియోగదారులు మొగ్గు చూపుతున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 5.69 లక్షల గృహాలకు పీఎన్జీ సరఫరా ప్రారంభమైంది. అదనంగా 6.37 లక్షల మంది కొత్త వినియోగదారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ క్రమంలో దాదాపు 42,950 మంది వినియోగదారులు తమ పాత ఎల్పీజీ కనెక్షన్లను వదులుకోవడం విశేషం. ఇది వినియోగదారుల ప్రాధాన్యతల్లో వస్తున్న ప్రగతిశీల మార్పుకు నిదర్శనం. మరోవైపు, 5 కిలోల చిన్న సిలిండర్ల విక్రయాలు కూడా ఏప్రిల్‌లో 21.05 లక్షలకు చేరాయి.

దేశంలోని ముంబై, కొచ్చి, వైజాగ్, చెన్నై, మథుర మరియు గుజరాత్ రిఫైనరీలు ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. రిటైల్ అవుట్‌లెట్లలో తగినంత స్టాక్ అందుబాటులో ఉంది. అదే సమయంలో, మార్కెట్ క్రమశిక్షణను కాపాడటానికి అధికారులు నిన్న ఒక్కరోజే 2,200 చోట్ల దాడులు, తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన 54 సంస్థలకు షో-కాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు తొమ్మిది సంస్థలపై జరిమానాలు విధించారు.

# ఏఐఏడీఎంకే ఓట్లన్నీ విజయ్ కే- ఇది తథ్యం: తేల్చిన టాప్ ఎగ్జిట్ పోల్స్



**తమిళనాడు :** తాజాగా ముగిసిన నాలుగు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతానికి నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెలువడటం ఆరంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో చివరిదశ పోలింగ్ ముగిసిన అరగంట తరువాత ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడవుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన మీడియా హౌస్‌లు, ఎన్నికల సర్వేల ఫలితాలను వెల్లడిస్తున్నాయి. అందరి కళ్లూ ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైనే ఉన్నాయి. ఈ పరిణామాల మధ్య అసెంబ్లీ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ఎగ్జిట్ పోల్ సంస్థలు తమ అంచనా వెల్లడిస్తోన్నాయి. ప్రత్యేకించి ఈ ఎన్నికల్లో మాస్ హీరో విజయ్ ఎంట్రీ ఇస్తోండటంతో అంచనాలు మారిపోతున్నాయి. తలకిందులు అవుతున్నాయి. స్టాలిన్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. తాజాగా సివిక్ పోల్ అనాలసిస్ కమిటీ (సీప్యాక్) తమిళనాడు అసెంబ్లీపై తన అంచనాలను విడుదల చేసింది. ఈ సర్వే ప్రకారం చూస్తే మొత్తం 234 మంది సభ్యులు ఉన్న తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే ప్రభంజన కనిపించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే వరుసగా రెండోసారి అధికారంలోకి రావడం ఖాయమైంది. తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకుంటుంది. 2021లో జరిగిన ఎన్నికల మాదిరిగానే పట్టును నిలుపుకొంటుంది. నాటి ఎన్నికల్లో డీఎంకే-కాంగ్రెస్ కూటమి స్వీపింగ్ విక్టరీ సాధించిన విషయం తెలిసిందే. డీఎంకే సొంతంగా 133 సీట్లు సాధించింది. మొత్తంగా కూటమి 159 సీట్లు గెలుచుకుని స్టాలిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అప్పట్లో. ఇప్పుడు కూడా అదే స్థాయిలో సీట్లను డీఎంకే కూటమి దక్కించుకుంటుందని సీప్యాక్ అంచనావేసింది. డీఎంకే కూటమికి మొత్తంగా 128 సీట్లు లభిస్తాయని పేర్కొంది. ఏఐఏడీఎంకే ఓట్లన్నింటినీ కూడా విజయ్ తన్నుకుపోయే అవకాశాలు ఉన్నట్లు సీప్యాక్ అభిప్రాయపడింది. ఏకంగా టీవీకే 98 సీట్లను గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడంతో పాటు ఏఐఏడీఎంకే ఓటు బ్యాంక్ ను కూడా టీవీకే తీవ్రంగా ప్రభావితం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. వ్యతిరేక ఓటు అన్నాడీఎంకేకు బదులుగా టీవీకే వైపు చెప్పుకోవచ్చు.

# ఆ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు.. 12వ తరగతి ఫలితాలపై సీబీఎస్ఈ




**న్యూఢిల్లీ :** ఈ సంవత్సరం తొలిసారిగా సీబీఎస్ఈ 12వ తరగతి సమాధాన పత్రాలను డిజిటల్ మూల్యాంకనం చేస్తున్నారు. ఈ క్రమంలో డిజిటల్ మూల్యాంకన ప్రక్రియలో సాంకేతిక లోపం తలెత్తిందని, దాంతో మూల్యాంకనం ఆలస్యమయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. సాంకేతిక లోపం తలెత్తడంతో మూల్యాంకన ప్రక్రియ ఆలసమయ్యే అవకాశం ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని బోర్డు ఖండించింది. తాము ప్రవేశపెట్టిన ఆన్ స్క్రీన్ మార్కింగ్ విధానంలో మూల్యాంకన ప్రక్రియ సజావుగా జరుగుతోందని సీబీఎస్ఈ స్పష్టం చేసింది. ఈ అంశంపై సీబీఎస్ఈ పరీక్షల కంట్రోలర్ సన్యం భరద్వాజ్ పీటీఐతో మాట్లాడారు. మే మూడో వారం నాటికి ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన విధానంలో సాంకేతిక లోపాలను ఎత్తిచూపుతూ వచ్చిన మీడియా కథనం వాస్తవ దూరంగా ఉందన్నారు. ఎవాల్యుయేషన్ ప్రక్రియ గతంలో కన్నా అద్భుతంగా జరుగుతోందని తెలిపారు. ఈ విధానంపై టీచర్లు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, తమకు సెల్ఫీలు, ఫొటోగ్రాఫ్‌లు, మెసేజ్‌లు పంపుతూ కృతజ్ఞతలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఎవాల్యుయేషన్ షెడ్యూల్ ప్రకారమే జరుగుతోందని, ఫలితాలను మే మూడో వారం నాటికి విడుదల చేసే అవకాశం ఉందని తెలిపారు. కాగా ఈ విద్యా సంవత్సరం నుంచి శ్రీకారం చుట్టింది.

# పాత చట్టాలే చాలు.. విద్వేష ప్రసంగాల నియంత్రణపై సుప్రీం కోర్టు కీలక ఆదేశం



**న్యూఢిల్లీ :** దేశంలో విద్వేష, రెచ్చగొట్టే ప్రసంగాల విషయంలో సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ తరహా ప్రసంగాల్ని నియంత్రించడానికి కొత్త చట్టాలేమీ అవసరం లేదని, ఇప్పటికే ఉన్న చట్టాలు సరిపోతాయని వ్యాఖ్యానించింది. విద్వేష, రెచ్చగొట్టే ప్రసంగాలను నియంత్రించేందుకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేయాలంటూ పిటిషన్ దాఖలైంది. మతపరమైన, రెచ్చగొట్టే కంటెంట్‌ను అడ్డుకునేలా నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ జరిపి, తాజా వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాల్ని ఆపేందుకు కొత్త మార్గదర్శకాలు అవసరం లేదని తెలిపింది. ఈ అంశంలో చట్టబద్ధమైన శూన్యత లేదని అభిప్రాయపడింది. ఇప్పటికే విద్వేష, రెచ్చగొట్టే ప్రసంగాలపై తగిన క్రిమినల్ అభియోగాలు, నేరాలు, శిక్షలు చట్టాల్లో ఉన్నాయని కోర్టు తెలిపింది. ప్రస్తుతం ఉన్న క్రిమినల్ చట్టాల్లో దీనికి తగిన మార్గదర్శకాలు, శిక్షలు ఉన్నాయని, అవి సరిపోతాయని కోర్టు తెలిపింది. ఈ ప్రసంగాల్ని అడ్డుకునేందుకు కొత్త చట్టాలు అవసరం లేదని కోర్టు అభిప్రాయపడింది. అలాగే, ఈ విషయంలో చట్టాలు చేసి, మార్గదర్శకాలు జారీ చేసే అధికారం రాజ్యాంగపరంగా న్యాయవ్యవస్థకు లేదని వెల్లడించింది. ఈ విషయంలో చట్టాలు చేయాలని వ్యవస్థల్ని కోర్టు ఆదేశించగలదు కానీ, అందులోకి దిగి చట్టాలు చేసే అధికారం కోర్టులకు లేదని తెలిపింది. అందువల్ల ఈ విషయంలో నూతన మార్గదర్శకాలు విడుదల చేయలేమని ప్రకటించింది.

# తమిళనాడులో గెలిచేది వాళ్లే-తేల్చేసిన ఎన్డీటీవీ..!



**తమిళనాడు :** దేశమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జాతీయ మీడియా ఛానల్ ఎన్డీటీవీ తన ఎగ్జిట్ పోల్ ఫలితాలను విడుదల చేసింది. ఈ నెల 23న తమిళనాడులో ఒకే విడతలో జరిగిన ఎన్నికలు హోరాహోరీగా సాగినట్లు ఎన్డీటీవీ తన ఎగ్జిట్ పోల్ ఫలితాల్లో తెలిపింది. అలాగే ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే కూటమి మరోసారి ఘన విజయం సాధించడం ఖాయమని తేల్చేసింది. తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే కూటమికి ఈసారి 125-145 సీట్లు లభిస్తాయని ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. అలాగే విపక్ష అన్నాడీఎంకే కూటమికి కేవలం 65-80 సీట్లు లభించే అవకాశం ఉన్నట్లు తేల్చింది. విజయ్ కొత్త పార్టీ టీవీకేకు 18-24 సీట్లు లభించే అవకాశం ఉన్నట్లు ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. ఇతరులకు 2-6 సీట్లు లభించే అవకాశం ఉన్నట్లు ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్ తెలిపింది. తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 సీట్లు ఉన్నాయి. అధికారం చేపట్టాలంటే ఏ పార్టీ లేదా కూటమికి అవసరమైన మ్యాజిక్ మార్కు సీట్లు 118. ఈ లెక్కన డీఎంకే కూటమి గతంతో పోలిస్తే సీట్ల సాధనలో వెనుకబడినా అధికారం చేపట్టడం ఖాయమని తేలిపోయింది. ఎన్నో ఆశలతో కొత్త పార్టీ పెట్టిన విజయ్ కు తొలి సారి ఎన్నికల్లో ఉనికి చాటుకునే స్థాయిలో సీట్లు లభిస్తున్నా అధికారం చేపట్టడం కానీ, కింగ్ మేకర్ అయ్యే అవకాశం కానీ దక్కడం లేదని తేలిపోయింది. అలాగే బీజేపీ మద్దతు లభించినా అన్నాడీఎంకే ప్రదర్శన పేలవంగానే చేస్తున్నాయి.

# అసోంలో హ్యాట్రిక్ దిశగా బీజేపీ..!



**అసోం:** అసోంలో బీజేపీ నేతృత్వంలోని నార్త్ ఈస్ట్ డెమొక్రాటిక్ అలెయెన్స్ (ఎన్ఈడీఏ) కూటమి వరుసగా మూడోసారి అధికారం చేజిక్కించుకుంటుందని పీపుల్స్ పల్స్ సర్వే అంచనా వేసింది. అసోంలో మొత్తం 126 అసెంబ్లీ స్థానాలు ఉండగా మెజార్టీకి 64 స్థానాలు కావాలి. అయితే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 68-72 స్థానాలు, కాంగ్రెస్ పార్టీకి 22-26 స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడైంది. ఎన్ఈడీఏ కూటమిలో బీజేపీ మిత్రపక్షాలైన అసోం గణ పరిషత్ (ఏజీపీ) 7-10, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) 8-9 స్థానాల్లో గెలిచే అవకాశాలున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమి 90 స్థానాలకు చేరుకోవచ్చని సర్వే స్పష్టం చేసింది. ఇక ఈ ఎన్నికల్లో బీజేపీ 38.6 శాతం, కాంగ్రెస్ 36.5 శాతం ఓట్లు పొందే అవకాశాలున్నాయని సర్వేలో తేలింది. అసోం ఎన్నికల్లో ఇతర పార్టీలైన ఏఐయూడీఎఫ్, రాయిజర్ దాల్, యూపీపీఎల్, ఏజేపీ, సీపీఐ(ఎం), ఇతరుల ప్రభావం నామమాత్రంగానే కనిపిస్తోందని పీపుల్స్ పల్స్ సర్వే అంచనా వేసింది. అలాగే బీజేపీ ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ నాయకత్వానికి 45 శాతం మద్దతిస్తున్నట్లు వెల్లడైంది. మరోవైపు కాంగ్రెస్ నేత గౌరవ్ గొగాయ్‌కు 35 శాతం మద్దతిస్తున్నట్లు తేలింది.

తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం



# జైస్వాల్ జోరు.. రికార్డుల హోరు.. 20వ సారి 50 స్కోరుతో దిగ్గజాల సరసన స్థానం



: రాజస్థాన్ రాయల్స్ యంగ్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్ మరోసారి బ్యాట్‌తో తన సత్తా ఏంటో చూపించాడు. ఐపీఎల్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 51 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన జైస్వాల్, రాజస్థాన్ రాయల్స్ చరిత్రలోనే అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్‌లో యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి ఉన్నప్పటికీ, జైస్వాల్ మాత్రం తనదైన శైలిలో సైలెంట్ హీరోలా చెలరేగిపోతున్నాడు. తాజాగా సాధించిన ఈ ఫిఫ్టీతో రాజస్థాన్ తరపున అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన దిగ్గజాల జాబితాలో జైస్వాల్ చేరిపోయాడు.రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు (50ం ఎశీతీవం) చేసిన ఆటగాళ్ల జాబితాలో యశస్వి జైస్వాల్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు 19 సార్లు ఈ ఘనత సాధించిన సీనియర్ ప్లేయర్ అజింక్యా రహానేను జైస్వాల్ అధిగమించాడు. కేవలం 75 ఇన్నింగ్స్‌లలోనే జైస్వాల్ 20వ సారి 50ం మార్కును దాటడం విశేషం. ప్రస్తుతం ఇతని కంటే ముందు జోస్ బట్లర్ (25 సార్లు), సంజు శాంసన్ (25 సార్లు) మాత్రమే ఉన్నారు. జైస్వాల్ ఉన్న ఫామ్‌ను చూస్తుంటే త్వరలోనే వీరిద్దరి రికార్డులను కూడా తుడిచిపెట్టేలా కనిపిస్తున్నాడు.రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక 50ం స్కోర్లు:

25 సార్లు -- జోస్ బట్లర్ (82 ఇన్నింగ్స్‌లు)
25 సార్లు -- సంజు శాంసన్ (144 ఇన్నింగ్స్‌లు)
20 సార్లు -- యశస్వి జైస్వాల్ (75 ఇన్నింగ్స్‌లు)
19 సార్లు -- అజింక్య రహానే (93 ఇన్నింగ్స్‌లు)
16 సార్లు --షేన్ వాట్సన్ (76 ఇన్నింగ్స్‌లు)


2500 పరుగుల మైలురాయికి చేరువలో యశస్వి జైస్వాల్ ఐపీఎల్ కెరీర్ ఇప్పుడు సరికొత్త శిఖరాలను తాకుతోంది. ఇప్పటివరకు ఆడిన 76 మ్యాచుల్లో జైస్వాల్ 2,472 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరో 28 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 2500 పరుగుల క్లబ్‌లో చేరిపోతాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది ఆటగాళ్లలో ఒకడిగా నిలుస్తాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 9 ఇన్నింగ్స్‌లలో 306 పరుగులు చేసిన జైస్వాల్, ఆ జట్టు తరపున రెండో అత్యధిక స్కోరర్‌గా కొనసాగుతున్నాడు.జైస్వాల్ -- రాజస్థాన్ సైలెంట్ హీర ప్రస్తుతం అందరి దృష్టి 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. కానీ మైదానంలో నిలకడగా రాణిస్తూ జట్టుకు విజయాలను అందిస్తున్నది మాత్రం జైస్వాల్. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా పవర్‌ప్లేలో జైస్వాల్ ఇచ్చిన ఆరంభం రాజస్థాన్ విజయానికి బాటలు వేసింది. వైభవ్ సూర్యవంశీ ఆకర్షణలో జైస్వాల్ ప్రతిభ మరుగున పడిపోతోందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ జైస్వాల్ మాత్రం తన పని తాను చేసుకుంటూ రికార్డుల మీద రికార్డులు క్రియేట్ చేస్తున్నాడు.

# ప్లేఆఫ్స్ రేసు నుంచి ఆ 5 జట్లు అవుట్.



ప్రస్తుత సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ఏమాత్రం కలిసి రావడం లేదు. కోల్‌కతా ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో వెనుకబడింది. మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే ఆ జట్టుకు అవకాశాలు ఉంటాయి. అయితే, ఫామ్‌లో ఉన్న హైదరాబాద్, బెంగళూరు జట్లతో తదుపరి మ్యాచ్‌లు ఉండటం కోల్‌కతాకు పెద్ద సవాల్‌గా మారింది. లక్నో పరిస్థితి కూడా భిన్నంగా ఏమీ లేదు. రిషబ్ పంత్ నాయకత్వంలోని ఈ జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. ఒక్క ఓటమి ఎదురైనా లక్నో టోర్నీ నుంచి అధికారికంగా తప్పుకోవాల్సి ఉంటుంది.సంక్షోభంలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్..ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో ఉన్న ముంబై, ప్లేఆఫ్స్ చేరాలంటే మిగిలిన ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింటిలో గెలవాలి.కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 103 పరుగుల తేడాతో ఓటమి చెందడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అత్యంత విచిత్రంగా ఉంది. ఒక మ్యాచ్‌లో 264 పరుగులు చేసిన అదే జట్టు, తర్వాతి మ్యాచ్‌లో 75 పరుగులకే కుప్పకూలడం ఆశ్చర్యకరం. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఉన్న ఢిల్లీ, ఇకపై ప్రతి మ్యాచ్‌ను నాకౌట్‌లా భావించాల్సి ఉంటుంది. ఆయుష్ లేని లోటుతో చెన్నై సూపర్ కింగ్స్.. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఈ సీజన్ అగ్నిపరీక్షగా మారింది. యువ ఆటగాడు ఆయుష్ మాత్రే అందుబాటులో లేకపోవడం జట్టు సమతుల్యతను దెబ్బతీసింది. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరో స్థానంలో ఉన్న చెన్నై, తదుపరి మ్యాచ్‌ల్లో ముంబై, హైదరాబాద్ వంటి బలమైన జట్లను ఎదుర్కోవాలి. సంజు శాంసన్ వ్యక్తిగత ప్రదర్శనపైనే జట్టు ఆధారపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. వరుస విజయాలు సాధించకుంటే ఛాంపియన్ జట్టు లీగ్ దశలోనే ఇంటికి వెళ్లక తప్పదు.ఐపీఎల్ 2026 రసవత్తరంగా సాగుతున్న తరుణంలో, దిగ్గజ జట్లు సైతం నిలకడ లేని ప్రదర్శనతో వెనుకబడుతున్నాయి. కేవలం అద్భుతాలు జరిగితే తప్ప ఈ ఐదు జట్లు ప్లేఆఫ్స్ చేరడం అసాధ్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే మ్యాచ్‌లు ప్రతి జట్టు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి

# ఐపీఎల్ హిస్టరీలో తొలిసారి



ఐపీఎల్ చరిత్రలో ఎన్నో చిరస్మరణీయ ఘట్టాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కానీ, ఈ సీజన్‌లో జరగబోయే ఓ మాత్రం భారత టీ20 లీగ్ చరిత్రలో మునుపెన్నడూ చూడనిది. ఐపీఎల్‌లో తొలిసారిగా తండ్రీకొడుకుల జట్లు తలపడనున్నాయి. ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుంది. లీగ్ 19వ సీజన్‌లోని మొదటి భాగం ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ క్రమంలో అసలు తండ్రీకొడుకుల జట్లు ఎప్పుడు తలపడతాయి? ఐపీఎల్‌లో ఆ చారిత్రాత్మక మ్యాచ్‌ను మనం ఎప్పుడు చూడబోతున్నాం? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..ఐపీఎల్‌లో తొలిసారిగా సచిన్, అర్జున్ జట్ల మధ్య పోరు..ముందుగా, ఆ తండ్రీకొడుకులు ఎవరో తెలుసుకుందాం. మనం మాట్లాడుకుంటున్నది సచిన్ టెండూల్కర్, అతని కుమారుడు అర్జున్ టెండూల్కర్ గురించి. ఐపీఎల్ 2025 వరకు, వీరిద్దరూ ముంబై ఇండియన్స్ జట్టుతో అనుబంధం కలిగి ఉన్నారు. అయితే, ఐపీఎల్ 2026లో పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంది. ఈసారి, ఐపీఎల్ 2026 వేలంలో ఎల్ఎస్‌జీ (రూ+) టీం అర్జున్ టెండూల్కర్ ను దక్కించుకుంది. దీంతో ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో అర్జున్ భాగమయ్యాడు. మరోవైపు, సచిన్ టెండూల్కర్ మునుపటిలాగే ముంబై ఇండియన్స్‌తో అనుబంధం కొనసాగిస్తున్నాడు. తండ్రీకొడుకుల జట్టు ఏ రోజున పోటీపడుతుంది..?ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ బరిలోకి దిగగానే సచిన్, అర్జున్ ఒకరినొకరు ఢీ కొట్టనున్నారు. అయితే ఈ మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.. ఐపీఎల్ 2026లో మే 4వ తేదీన ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు తొలిసారిగా తలపడనున్నాయి. అదే రోజు, ఐపీఎల్‌లో తండ్రీకొడుకులు కూడా తొలిసారిగా ఒకరినొకరు ఎదుర్కోనున్నారు. ఈ మ్యాచ్ వాంఖడే స్టేడియంలో జరగనుంది.

## బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play | App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,50,440 | 10gms |
| 22 kt | ₹ | 1,37,900 | 10gms |
| SILVER | ₹ | 2,65,000 | 1kg |


Contact: 6309 111299 | 99120 10888

# లోన్‌ను ముందుగానే క్లోజ్ చేస్తే సిబిల్ స్కోర్ దెబ్బతింటుందా?




అదనపు డబ్బు లభించినప్పుడు రుణాన్ని ముందుగానే పూర్తిగా చెల్లించి ముగించాలనే ఆలోచన చాలా మందిలో ఉంటుంది. జువీ×ల భారాన్ని తగ్గించుకోవడం, వడ్డీ చెల్లింపులను ఆదా చేయడం వంటి ప్రయోజనాల దృష్ట్యా ఇది మంచి నిర్ణయంగా భావిస్తారు. అయితే ఈ ప్రక్రియను ఫోర్స్‌క్లోజర్ అని పిలుస్తారు. ఇది క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందా అనే సందేహం తరచూ వినిపిస్తుంది. నిపుణుల ప్రకారం.. సాధారణంగా రుణాన్ని గడువు కంటే ముందే చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతినదు. రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత, రుణదాతలు మీ ఖాతాను మూసివేయబడిందిగా గుర్తిస్తారు.ఇది మీరు అప్పుబాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు సూచిస్తుంది. ముఖ్యంగా మీరు జువీ×లను సమయానికి చెల్లించి ఉంటే, అది మీ క్రెడిట్ ప్రొఫైల్‌కు అనుకూలంగానే ఉంటుంది. క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే ప్రధాన అంశం రుణాన్ని ఎప్పుడు ముగించారన్నది కాదు, దాన్ని ఎలా నిర్వహించారన్నదే. అంటే, గతంలో చెల్లింపుల్లో ఆలస్యం లేదా డిఫాల్ట్‌లు ఉంటే, అవి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో కొనసాగుతాయి. కాబట్టి ముందుగానే లోన్ క్లోజ్ చేసినా, పాత తప్పులు స్వయద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంత్సైన మార్పు ఏమిటంటే, 2026 జనవరి 1 నుంచి ఫ్లోటింగ్ రేట్ రుణాలపై ఫోర్‌క్లోజర్ లేదా ప్రీపేమెంట్ ఛార్జీలు రద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతో రుణగ్రహీతలకు ముందుగానే లోన్ ముగించడం మరింత సులభమైంది.అధిక వడ్డీ రేటు ఉన్న రుణాల విషయంలో ఫోర్‌క్లోజర్ ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది. దీని ద్వారా భవిష్యత్తులో చెల్లించాల్సిన వడ్డీ తగ్గుతుంది. అంతేకాకుండా, జువీ× భారం తగ్గడం వల్ల నెలవారీ ఖర్చుల్లో సౌలభ్యం కూడా కలుగుతుంది. మొత్తం చూస్తే లోన్‌ను ముందుగానే ముగించడం సాధారణంగా సరైన ఆర్థిక నిర్ణయంగా పరిగణించబడుతుంది. క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం ఉండే అంశం రుణ చెల్లింపుల క్రమశిక్షణ మాత్రమే, గడువు ముందు క్లోజ్ చేయడం కాదు.

# స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు



ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు.ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు.స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు.9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.

## పూరి జగన్నాథ్ పరిచయం.. నా లైఫ్‌కు టర్నింగ్ పాయింట్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో సంగీత దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు రఘు కుంచె. కానీ చాలా కాలంగా ఇండస్ట్రీలో ఆయన సైలెంట్ అయిన సంగతి తెలిసిందే. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు మారిన తర్వాత కూడా సంగీత పరిశ్రమ మాత్రం చెన్నై కేంద్రంగానే కొనసాగిందని రఘు కుంచె తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో అవకాశాల కోసం వెళ్లాల్సి రావడం, స్థానిక కళాకారులకు తక్కువ ప్రాధాన్యత లభించడం వంటి సవాళ్లను ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో జెమినీ టెలివిజన్ ప్రారంభం ఆయనకు కొత్త ద్వారాలు తెరిచింది. జీకే మోహన్ పరిచయంతో "యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికి యాంకర్‌గా మారిన రఘు, దాదాపు పదేళ్ల పాటు మంచి పేరు సంపాదించుకున్నారు. ఆ సమయంలో ఎక్కువ మంది మహిళా యాంకర్లు ఉండగా, రఘు ఒక మేల్ యాంకర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. కెమెరామెన్ సుధాకర్, మధు పర్చా, శ్రీధర్ వంటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఆయన ఇమేజ్ మరింత పెరిగిందని చెప్పారు."యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికే సంగీత దర్శకుడిగా తన మొదటి పాటను కంపోజ్ చేసిన రఘు, దానిని చంద్రబోస్ గారు రచించారని తెలిపారు. "క్షేమమా స్నేహం" పల్లవితో సాగే ఆ పాట అప్పట్లో ఎంతో మందిని అలరించిందని, ఇప్పటికీ చాలా మంది ఆ పాటను గుర్తుంచుకోవడం తన కెరీర్‌కు ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు.

## 20 ఏళ్ల 'పోకిరి'..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'పోకిరి'. సరిగ్గా 20 ఏళ్ల క్రితం 2006 ఏప్రిల్ 28న ఈ సినిమా విడుదలైంది. మొదటి రోజు నుంచే రికార్డుల వేట మొదలు పెట్టింది. అప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న అన్ని రికార్డులను తిరగరాసేసింది. 200లకు పైగా కేంద్రాల్లో 100 రోజులు, 15 కేంద్రాల్లో 200 రోజుల పాటు ప్రదర్శించబడిన మొదటి తెలుగు చిత్రంగా పోకిరి నిలిచింది. కేవలం రూ.12 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం దాదాపు రూ. 40 కోట్లకు పైగా షేర్ సాధించింది. తద్వారా ఈ షేర్ సాధించిన తొలి తెలుగు చిత్రంగా పోకిరి రికార్డులకు ఎక్కింది. ఈ సినిమాలో మహేష్ సరసన ఇలియానా హీరోయిన్ గా నటించింది. అలాగే ప్రకాశ్ రాజ్, నాజర్, ఆశిష్ విద్యార్థి, షయాజీ షిండే, బ్రహ్మానందం, అలీ, వేణు మాధవ్, సత్య ప్రకాశ్, సుబ్బరాజు, మాస్టర్ భరత్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఇక పోకిరి సినిమాలో హైలెట్ అంటే మహేష్ పోషించిన పండుగాడు పాత్రనే అని చెప్పుకోవచ్చు. తన దైన శైలిలో మహేష్ బాబు చెప్పిన డైలాగులు, మేనరిజమ్స్ కు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు.ఇదిలా ఉంటే పోకిరి సినిమా కథ రాసుకున్నప్పుడు తొలుత మహేశ్‌ని అనుకోలేదట పూరి జగన్నాథ్. మాస్ మహారాజ రవితేజని దృష్టిలో పెట్టుకొని ఈ స్టోరీని రెడీ చేశాడట. అయితే అప్పటికే రవితేజ చేతిలో పలు సినిమాలు ఉండడంతో పోకిరి సినిమాను చేయలేకపోయాడట రవితేజ. దీంతో సీన్ లోకి మహేశ్ ఎంట్రీ ఇచ్చేశారట. అలాగే ఈ సినిమాకు 'ఉత్తమ్ సింగ్.. సన్నాఫ్ సూర్య'అని టైటిల్‌ను పూరి ఫిక్స్ చేసుకున్నాడట. అయితే రవితేజ తప్పుకోవడం వల్ల టైటిల్‌తో పాటు కథలో కొన్ని మార్పులు చేసి పోకిరి అనేపోకిరి సినిమాకు హీరోయిన్‌గా ఇలియానా కూడా ఫస్ట్ చాయిస్ కాదు. తొలుత ఈ చిత్రానికి హీరోయిన్‌గా సూపర్ హీరోయిన్ అయేషా టాకియాను సంప్రదించారట. కానీ ఎందుకో ఆమె ఒప్పుకోలేదట. అలాగే బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్‌ని తీసుకున్నాక షూటింగ్‌కి రెడీ అవుతున్న సమయంలో ఆమె కూడా హ్యాండించిందట. దీంతో చివరి నిమిషంలో ఇలియానాను సంప్రదిస్తే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. మొత్తానికి పోకిరి లాంటి బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకున్న వీరు అన్ లక్కీ అని చెప్పవచ్చు.



## ఆ హీరోని నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నా

ప్రముఖ నటుడు దర్శకుడు రవి బాబు త్వరలోనే రేజర్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో రవిబాబు మాట్లాడుతూ.. తన కెరీర్, తోటి నటులతో అనుభవాలు, సినిమా పరిశ్రమలోని కొన్ని ధోరణులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా, సూపర్ స్టార్ మహేష్ బాబు వ్యక్తిత్వం గురించి, అలాగే సినిమా ఆడియో లాంచ్‌ల పట్ల తనకున్న తీవ్ర వ్యతిరేకత గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా ఉన్నాయి. మహేష్ బాబుతో కలిసి 'మురారి' చిత్రంలో పని చేసిన అనుభవం గురించి అడిగినప్పుడు, రవి బాబు మహేష్‌ను ప్రశంసించారు. చాలా కూల్ గా ఉంటాడు.. నాకు మహేష్ చిన్నప్పటి నుంచి తెలుసు. మా ఎదురింట్లోనే ఉండేవాడు," అని ఆయన గుర్తు చేసుకున్నారు. మహేష్ బాబు చాలా సరదాగా, నిరాడంబరంగా, క్యాజువల్‌గా ఉంటారని, "ఆ పెద్ద స్టార్ నేను" అనే వైఖరి ఆయనలో ఏమాత్రం కనిపించదని రవి బాబు వెల్లడించారు. ఆయన ఎప్పుడూ చాలా మామూలుగానే ఉంటారని, ఒక మంచి వ్యక్తిగా, మంచి మనిషిగా మహేష్‌ను ప్రశంసించారు రవిబాబు.అలాగే ఆడియో లాంచ్‌లు లేదా ఇతర సినిమా ప్రచార కార్యక్రమాలకు తాను హాజరుకానని రవి బాబు తెలిపారు. వాటిని చాలా బోరింగ్‌గా, ఉక్కిరిబిక్కిరి చేసే విధంగా భావిస్తానని పేర్కొన్నారు. తాను అసలు జన సమూహాల్లోకి వెళ్లే రకం కాదని, ఒక పెళ్లిలో 500 మంది ఉంటే భోజనం కూడా చేయకుండా వచ్చేస్తానని తన వ్యక్తిత్వాన్ని వివరించారు. ఆడియో లాంచ్‌లు తనను ఒక బందీగా కూర్చోబెట్టి, స్వీయ ప్రచార ప్రక్రియలా అనిపిస్తాయని రవి బాబు అభిప్రాయపడ్డారు. అక్కడ యాంకర్లు సోషల్ మీడియాలో వ్యక్తిని అనౌన్స్ చేయడం, వారి ఏ వీలు ప్లే చేయడం వంటభవిష్యత్తులో అసలు ఆడియో రిలీజ్ ఫంక్షన్లే ఉండకపోవచ్చని, అవి ఒక వృథా అని చాలాి వి అసలు సంగీతానికి సంబంధించినవి కావని ఆయన అన్నారు.ఆడియో ఫంక్షన్లు సంగీతం గురించి జరగాలి కానీ, అక్కడ ఆడియో సిస్టమ్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, వీలు ప్లే చేయడం వంటివి అసలు సంగీతానికి సంబంధించినవి కావని ఆయన అన్నారు.ఆడియో ఫంక్షన్లు సంగీతం గురించి జరగాలి కానీ, అక్కడ ఆడియో సిస్టమ్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, డ్యాన్సర్‌లు వంటి వాటికే ప్రాధాన్యత ఉంటుందని, అది కేవలం ప్రచార కార్యక్రమంలాగే ఉంటుందని ఆయన విమర్శించారు. అందుకే తన సినిమాల ఆడియో ఫంక్షన్లకు కూడా తాను వెళ్లనని రవి బాబు స్పష్టం చేశారు. భవిష్యత్తులో అసలు ఆడియో రిలీజ్ ఫంక్షన్లే ఉండకపోవచ్చని, అవి ఒక వృథా అని చాలా మంది భావిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక పాట బాగుంటే దానంతట అదే ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని, హడావిడి చేయాల్సిన అవసరం లేదని రవి బాబు చెప్పుకొచ్చారు.



మ్యారేజ్ ముసుగులో మనీ ట్రాప్.. బిగ్‌బాస్ ఫేమ్ అషు రెడ్డి వర్సెస్ టెక్కీ ధర్మేంద్ర వివాదంలో ట్విస్ట్‌ల మీద ట్విస్టులు తెరపైకి వస్తున్నాయి. అషురెడ్డి అండ్ ఫ్యామిలీ తనను నిండా ముంచేశారని ధర్మేంద్ర సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు ఫైలయింది. రేపోమాపో అషురెడ్డి సహా ఆమె తల్లికి నోటీసులు ఇవ్వనున్నారు పోలీసులు. అషు రెడ్డి ఎపిసోడ్‌లో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. సెటిల్‌మెంట్ కోసం చీ=× ధర్మేంద్రకు ప్రతిపాదనలు పంపింది అషు. ఆ ఫోన్‌కాల్ ఆడియో రికార్డు ఇప్పుడు వైరల్ అవుతోంది.. అసలు, ఆ ఆడియోలో ఏముంది?. ధర్మేంద్ర అలియాస్ వెంకట్‌కి అషు ఇచ్చిన సెటిల్మెంట్ ఆఫర్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

అషురెడ్డి ఫోన్‌కాలఆడియో రికార్డు.ఇద్దరం కలిసి మాట్లాడుకుందామంటూ చీ=× ధర్మేంద్రకు అషు ప్రతిపాదన చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. సెటిల్మెంట్ ఆఫర్‌ను ధర్మేంద్ర ముందు ఉంచింది అషురెడ్డి.. పెద్ద మనుషుల మధ్య మాట్లాడుకుందాం.. తన తరఫున వేణుస్వామి, సీరియల్ నటి ప్రవీణ అక్క వస్తారని చెప్పుకొచ్చింది. లేదంటే, మనమిద్దరమే కలిసి కూర్చొని సెటిల్ చేసుకుందామంటూ మరో ఆఫర్ ఇచ్చింది అషురెడ్డి. మే వరకు టైమిస్తే కోటిన్నర రూపాయలు ఇచ్చేస్తానన్న అషు.. మిగతా డబ్బును లైఫ్‌లో సెటిలైయ్యాక ఇస్తానంటూ చెప్పింది. అయితే, ఈ వివాదంలోకి తన తల్లిని, అక్కను లాగొద్దంది అషురెడ్డి.. లేదు.. కుదరదు అంటే వేధింపుల కేసు పెడతానని ధర్మేంద్రను హెచ్చరించింది అషు.. అదే సమయంలో నీ ముఖం మళ్లీ చూడాలనుకోవడంలేదు.. దీని గురించి మాట్లాడాలనుకోవడం లేదంటూ చెప్పుకొచ్చింది అషురెడ్డి..

అషు రెడ్డి ఆడియో..హైకోర్టును ఆశ్రయించిన అషు రెడ్డి..మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది అషురెడ్డి.. తన వివరణ తీసుకోకుండానే కేసు నమోదు చేశారని పిటిషన్ దాఖలు చేసింది. పెళ్లి పేరుతో తనను మోసంచేసి 9 కోట్ల 8 లక్షలు తీసుకుందన్న ధర్మేంద్ర ఫిర్యాదుతో కేసు నమోదైంది. లోన్లు తీసుకొని మరీ అషుౌ ండ్డి కోసం ఖర్చుచేశానన్నాడు ధర్మేంద్ర.. వారం కిందట నమో దుకాగా.. కేసు కొట్టివేయాలంటూ హైకోర్టుకు వెళ్లింది అషురెడ్డి..

## వేణుస్వామి, ప్రవీణ వస్తారు.. మాట్లాడుకుందాం రా..!

## ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో అతడు.. ఫెయిల్ కావడానికి కారణం ఇదే..



టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడు, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు మురళి మోహన్. అలాగే రియల్టర్, రాజకీయ నాయకుడిగా పలు రంగాలలో అపారమైన విజయాన్ని సాధించారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రస్థానం, విజయ రహస్యాలు, ఇతర నటులు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినీ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ వంటి దిగ్గజాల కాలం నుంచి నేటి వరకు పరిశ్రమలో ఎంతోమంది విజయం సాధించారని, అయితే హరనాథ్, రాజబాబు వంటి కొందరు నటులు వ్యక్తిగత నిర్ణయాలు, ఆర్థిక నిర్వహణ లోపాలతో ఇబ్బందుల పాలయ్యారని మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. "ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు" అనేది ఈ అనుభవాల నుండి తాను నేర్చుకున్నానని తెలిపారు. గత తరంలో జరిగిన పొరపాట్లను నేర్చుకుని, తర్వాతి తరం హీరోలు ఆర్థికంగా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని, సంపాదించిన డబ్బును ఎలా పెట్టుబడి పెట్టాలో, ఎలా సురక్షితంగా ఉండాలో వారికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

## 42 ఏళ్ల వయసులో నటుడిగా మారా..



ప్రముఖ రచయిత, నటుడు గొల్లపూడి మారుతీరావు.. తెలుగు సినిమా పై చెరగని సంతకం చేశారు ఈ దిగ్గజ నటుడు. ఎన్నో సినిమాలు, వైవిధ్యమైన పాత్రలు చేసి ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకున్నారు గొల్లపూడి మారుతీరావు. మొదట రచనా రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన, నటనకు మారిన తర్వాత ఎదురైన అనుభవాలను గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. నటన అనేది రచన కంటే సులువైన మార్గమని, ఇది తనకు ఎక్కువ పాపులారిటీని, ఆర్థిక ప్రయోజనాలను తెచ్చిపెట్టిందని గొల్లపూడి మారుతీరావు తెలిపారు. తన రచనా ప్రస్థానంలో ఎన్నో విజయాలు సాధించిన మారుతీరావు, నటనలో సులభంగా విజయం సాధించడం గురించి మాట్లాడారు. కె. విశ్వనాథ్ నటించిన తొలి చిత్రం -శుభసంకల్పం- కు, అలాగే ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం -ఆత్మగౌరవం- కు తానే రచయితనని ఆయన సగర్వంగా ప్రకటించారు. ఈ చిత్రాలు తన కెరీర్‌లో మైలురాళ్ళని ఆయన పేర్కొన్నారు. నటనలోకి ప్రవేశించిన తర్వాత పాత్రల

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com